మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :190 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 12-10-2026 పేజీలు 15 వేల 5/-

బహుజన తెలంగాణ కోసం

బతుకమ్మ ఉద్యమం

ఓయూలో బతుకమ్మ సంబురాల్లో కల్వకుంట్ల కవిత



ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబరు 11 మీడియా టుడే

బహుజన తెలంగాణ సాధన కోసం మరో బతుకమ్మ ఉద్యమానికి తెలంగాణ రక్షణసేన చీఫ్ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పేదింటి బిడ్డలకు అధికారంలో భాగస్వామ్యం దక్కాలని, విశ్వవిద్యాలయాలు నాయకులను తయారు చేసే కేంద్రాలుగా మారాలన్నారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో ఆమె పాల్గొని బతుకమ్మ ఆడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మలో అన్ని రకాల పూలున్నట్లే, భవిష్యత్తు తెలంగాణలో అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉండాలని వ్యాఖ్యానించారు. ఓయూకు రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తామని ప్రకటించి 6 నెలలు గడిచినా సీఎం రేవంత్‌రెడ్డి నిధులు విడుదల చేయలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నుంచి ముక్కుపిండి అయినా ఆ నిధులను సాధించాలని, విద్యార్థులతో కలిసి ఉద్యమించేందుకు సిద్ధమన్నారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందని.. హాస్టళ్లలో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు రెండూ యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేస్తే సమస్య పరిష్కారం కాదని, మొత్తం ఎన్నికల వ్యవస్థలో మార్పులు రావాలన్నారు.

ఢిల్లీలో మీకు హక్కులు..
తెలంగాణలో మాకు నిర్బంధాలా?

కాంగ్రెస్ మాటలకు, చేతలకు పొంతనే లేదు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం



హైదరాబాద్, అక్టోబరు 11 మీడియా టుడే

రాజ్యాంగాన్ని కాపాడతామని పదేపదే చెబుతున్న కాంగ్రెస్ నేతల మాటలకు, చేతలకు పొంతన లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. 'ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చెబుతున్న మాటలకు, తెలంగాణలో వారి ప్రభుత్వం చేస్తున్న పనులకు ఏ మాత్రం పొంతన కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ రెండు నాలుకల ధోరణికి తాజా పరిణామాలే ఉదాహరణ. 3, 4 రోజులుగా ఢిల్లీలో జరుగుతున్న ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనల కారణంగా ప్రజలకు అసౌకర్యం కలిగినా, శాంతిభద్రతల సమస్యలు తలెత్తినా.. అనేక సార్లు ఢిల్లీ పోలీసులు వారికి నిరసన తెలిపే అవకాశాన్ని కల్పించారు' అని కిషన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 'రాహుల్ గాంధీ దేశమంతా స్వేచ్ఛగా తిరుగుతూ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ప్రధాని మోదీపై, కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు, అబద్ధాలతో విమర్శలు చేస్తున్నారు. ఈసీ, న్యాయవ్యవస్థ, భారత సైన్యంపైనా ఆరోపణలు చేస్తున్నారు. పచ్చి అబద్ధాలు చెబుతున్నా.. ఆయన వాక్‌స్వాతంత్ర్యాన్ని అడ్డుకోవాలని మా ప్రభుత్వం ఏనాడూ ప్రయత్నించలేదు. రెండ్రోజుల క్రితం హైదరాబాద్‌లోనూ కాంగ్రెస్ నాయకులు సీఈసీని తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించి, లోక్ భవన్ ముందు బైఠాయించారు. అప్పుడు శాంతిభద్రతలు అడ్డు రావా? బీజేపీ నాయకులు ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే మాత్రం సమస్యలన్నీ గుర్తుకొస్తాయా? ఎక్కడికక్కడ మా నాయకులను నిర్బంధిస్తారా? ఇదెక్కడి ప్రజాస్వామ్యం?' అని ఆయన నిలదీశారు.

నాలుగైదు రోజుల్లో
ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు

నేను పోటీ చేయటంపై అధిష్ఠానం నిర్ణయిస్తుంది

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



హైదరాబాద్, అక్టోబరు 11 మీడియా టుడే

రాష్ట్రంలో త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తమ పార్టీ అభ్యర్థులను నాలుగైదు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయాలా వద్దా? అనేది జాతీయ నాయకత్వం నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీయే గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈసారి టికెట్ల కోసం తీవ్ర పోటీ ఉందని, ఆశావహుల వివరాలను అధిష్ఠానానికి పంపినట్లు వెల్లడించారు. ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ తన రాజకీయ స్వార్థం కోసం వాడుకుందని, ఎన్నికల కమిషనర్లను రాజకీయ బానిసలుగా మార్చిన చరిత్ర ఆ పార్టీదని ధ్వజమెత్తారు. అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, భారత్ మాత్రం 7.8 శాతం వృద్ధిరేటుతో దూసుకుపోతోందని చెప్పారు. ప్రభుత్వ అధినేతగా (సీఎం, పీఎంగా) ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాంచందర్‌రావు అధ్యక్షతన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం జరిగింది. మోదీకి అభినందనలు తెలియజేస్తూ సమావేశంలో తీర్మానాన్ని ఆమోదించారు.

బీజేపీ రావణుడైతే..
కాంగ్రెస్ రాముడు

- గోవాను డ్రగ్స్ స్టార్‌గా మార్చిన బీజేపీ.. - ఆ పార్టీని మళ్లీ నమ్మొద్దు: సీఎం

హైదరాబాద్, అక్టోబరు 11: మీడియా టుడే

భారత రాజకీయాల్లో బీజేపీని రావణాసురునిగా, కాంగ్రెస్ పార్టీని శ్రీరాముని‌గా సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రావణుడిని ఓడించేందుకు రాముని‌కి మద్దతుగా నిలబడాలని గోవా ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీని నమ్మి గోవా ప్రజలు రెండు సార్లు మోసపోయారని, మరోసారి మోసపోవద్దని సూచన చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌ను ప్రాపర్టీ సావంత్ అంటూ ఎద్దేవా చేశారు. గోవా భూములు, పర్యావరణం, సంస్కృతి, వారసత్వం, స్థానిక గుర్తింపును కాపాడుకోవడమే లక్ష్యంగా ఆ రాష్ట్ర కాంగ్రెస్ విభాగం సెప్టెంబరు 22 నుంచి నిర్వహిస్తున్న గోయ్ రఖోన్స్ యాత్రలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. చీఫెన్స్ స్మారకం నుంచి కున్‌కోలిమ్ బస్టాండ్ వరకు సాగిన యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఢిల్లీలో నిరసన కార్యక్రమాల నేపథ్యంలో రాహుల్ గాంధీ గోవాకు రాలేకపోయారని, దాంతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనను రాహుల్ గాంధీ ప్రతినిధిగా తనను పంపారని రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్‌గాంధీ దేశ ప్రజలను ఏకం చేయడానికి ప్రయత్నిస్తుంటే.. ప్రధాని మోదీ ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆరోపించారు. ఇప్పటికే గోవాలో రెండు సార్లు బీజేపీని గెలిపించి మోసపోయిన ప్రజలు.. ఆ పార్టీ పాలనతో విసిగి పోయారన్నారు. ఇక్కడ మూడోసారీ బీజేపీ అధికారంలోకి వస్తే.. గోవా ప్రజలు పరాయివారిగా మారిపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గోవా భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్ కాదు.. ప్రాపర్టీ సావంత్ అని ప్రజలు చెప్పుకుంటున్నారన్నారు. ప్రమోద్ సావంత్ గోవాను అభివృద్ధి చేయకుండా ప్రజల ఆస్తులను ఇతరులకు అప్పగించే పనిలో ఉన్నారని ఆరోపించారు. గోవాలో నిరుద్యోగిత తీవ్రంగా ఉందన్నారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక నిరుద్యోగ యువకులు కొందరు డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పాలనలో గోవా.. ఒక డ్రగ్స్ స్టోర్‌గా మారిందన్నారు. 2023కు ముందు హైదరాబాద్ కూడా డ్రగ్స్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రత్యేకంగా ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు



చేశామని తెలిపారు. డ్రగ్స్‌లో కొంత భాగం గోవా నుంచి వస్తున్నట్లు గుర్తించి, ప్రత్యేక బృందాన్ని పంపగా పెద్ద ఎత్తున స్మగ్లింగ్ నెట్‌వర్క్ ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ క్రమంలో పలువురు నైజీరియన్లనూ అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. నషా ముక్త్ భారత్ అని మాట్లాడుతున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా.. ఆ పనిని గోవాలో ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్‌కు పోలీసులతో పాటు ఈడీ, సీబీఐ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థల మద్దతు ఉన్నప్పటికీ డ్రగ్స్ సమస్యను ఎందుకు నియంత్రించలేకపోతున్నారని నిలదీశారు. " గోవాను డ్రగ్స్ పెడ్లర్స్ అడ్డాగా మార్చారు. ఇది గోవాకు కీర్తిని తెచ్చి పెడుతుందా.. లేక పేరు చెడగొడుతుందా?" అని ప్రశ్నించారు. గోవా యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దు.. గోవా పేరు చెడిపోవద్దన్నదే తమ ఆకాంక్ష అని చెప్పారు. గోవాలో కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఏ పార్టీకి ఓటు వేసినా అది బీజేపీకే చేరుతుందన్నారు. గోవాలో డ్రగ్స్ లార్డ్స్.. ల్యాండ్ మాఫియా రాజ్యమేలాలా.? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలా ? అన్నది ఇక్కడి ప్రజలు ఆలోచన చేయాలన్నారు. గోవాలో కాంగ్రెస్ ప్రభుత్వం... కాంగ్రెస్ పార్టీ కోసం కాదని, ప్రజల కోసం రావాల్సిన అవసరం ఉందన్నారు. గోవా ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుకు మాత్రమే ఓటు వేసి గెలిపించాలన్నారు. చిన్నపార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ఓటు వేస్తే అది బీజేపీకే లాభం చేకూరుస్తుందన్నారు. ప్రతిపక్ష ఓట్లను చీల్చేందుకే చిన్న పార్టీలను బీజేపీ ప్రోత్సహిస్తోందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. బీజేపీకి ఐటీ, సీబీఐ, ఈడీ తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థలు ముందుండి పని చేస్తాయని.. ఇప్పుడు వాటితో కూడా ఆ పార్టీకి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. అందుకే జ్ఞానేశ్ కుమారు పేరుతో ప్రధాని మోదీ ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సీఈసీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో నైరుతీ రుతుపవనాలు ముందుగా కేరళ, ఆ తర్వాత గోవాలోకి ప్రవేశిస్తున్నాయని చెప్పారు. అలాగే 2026లో కేరళంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, 2027లో గోవాలో ఏర్పాటు కాబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

నిర్బంధం వద్దు

ట్రాఫిక్, మెట్రోపై ఇష్టారాజ్యంగా ఆంక్షలు చెల్లవు.. అత్యవసరమైతేనే బారికేడ్లు

ఇంటర్నెట్‌కు అంతరాయం కలిగించవద్దు.. పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడటం మా బాధ్యత.. లాయర్లు, జర్నలిస్టులకు అడ్డంకులు కలిగించొద్దు

మెట్రోస్టేషన్ల మూసివేత కోర్టు ధిక్కరణే.. దీనిపై అఫిడవిట్ వేయండి: సుప్రీం

నిరసనకారుల పట్ల పోలీసులు విచక్షణా రహితంగా వ్యవహరించారు

ధర్మాసనానికి విన్నవించిన పలువురు న్యాయవాదులు

న్యూఢిల్లీ, అక్టోబరు 11 మీడియా టుడే

ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పౌరులు, ప్రతిపక్ష నాయకులతోపాటు న్యాయవాదులపైనా పోలీసులు అణచివేత ధోరణి ప్రదర్శించడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. నిరసనకారులను చట్టవిరుద్ధంగా నిర్బంధించడం గానీ, ప్రజా రవాణాను ఇష్టారాజ్యంగా నిలిపివేయడం గానీ చేయకూడదని తేల్చిచెప్పింది. 10వ తేదీన ఢిల్లీలో జరిగిన దాన్ని చిన్నవిషయంగా చూడటం లేదని పేర్కొంది. ట్రాఫిక్, మెట్రోపై ఇష్టారాజ్యంగా ఆంక్షలు చెల్లవని, పౌరుల స్వేచ్ఛా రాకపోకలను అనుమతించాలని ఆదేశించింది. అవసరమైన చోటే బారికేడ్లు పెట్టి, మిగతా వాటిని తొలగించాలని స్పష్టం చేసింది. ఇంటర్నెట్‌కు అంతరాయం కలిగించవద్దని ఆదేశించింది. మెట్రోస్టేషన్లను మూసివేయవద్దని తాము ఆదేశించినా, ఎందుకు మూసివేశారని ప్రశ్నించింది. ఇది కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన కిందకు ఎందుకు రాదో వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఢిల్లీలో మెట్రో, రైల్వే సర్వీసుల రద్దు, నిరసనకారుల అణచివేతపై పదుల సంఖ్యలో దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బాగ్చి, జస్టిస్ మోహనలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది. "మెట్రోలో ఒక మార్గంలో ప్రారంభ, చివరిస్టేషన్లను మాత్రమే తెరిచి.. మధ్యలో మూసివేస్తే రాకపోకలు ఎలా? ఏయే స్టేషన్లు తెరిచి ఉన్నాయి, ఏవి మూసేశారనే వివరాలను స్పష్టంగా మ్యాప్ ద్వారా నివేదికలో ఇవ్వండి" అని అధికారులను ధర్మాసనం ఆదేశించింది. పోలీసులు నిరసనకారులపై విచక్షణారహితంగా బలాన్ని



ఉపయోగించారని, నేమ్‌బ్యాడ్జీలు కూడా పెట్టుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారని న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మహిళా నిరసనకారులతో పురుష పోలీసులు మర్యాద లేకుండా ప్రవర్తించారని ఆరోపించారు. తనవద్ద పనిచేసే ఒక మహిళా జూనియర్ న్యాయవాదిని పోలీసులు వ్యాన్‌లో తీసుకెళ్లి 11 కిలోమీటర్ల దూరంలో నిర్మానుష్య ప్రాంతంలో వదిలేశారని మాజీ అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ ధర్మాసనానికి వివరించారు. పేశనివారం నాటి వాతావరణం చూస్తే దేశంలో పోలీసు రాజ్యం ఏర్పడటానికి ఒక్క అడుగు దూరంలోనే ఉన్నామనే భావన కలిగిందని సీనియర్ న్యాయవాది షాదన్ ఫరసాత్ వ్యాఖ్యానించారు.

15శాతం మెట్రోస్టేషన్లు మాత్రమే మూసివేశాం: సొలిసిటర్ జనరల్

నిర్బంధించిన వారిలో మెజారిటీ పౌరులను మధ్యాహ్నం 2గంటలకు అదుపులోకి తీసుకుని సాయంత్రం 6 గంటలకే విడుదల చేశామని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు వివరణ ఇచ్చారు. అక్టోబరు 10న షెడ్యూల్ చేసిన 4,157 మెట్రోరైలు ట్రిప్పులను పూర్తిస్థాయిలో నడిపామని చెప్పారు. మొత్తం 303 స్టేషన్లలో కేవలం 15శాతం(45 స్టేషన్లు) మాత్రమే భద్రతా కారణాలతో మూసివేశామన్నారు.

తమిళనాడు అభివృద్ధికి విజయ్‌తో కలిసి పనిచేస్తా

ప్రభుత్వాలు మారినా నా సంకల్పం మారదు: మోదీ

కేబీఆర్ పార్కు రోడ్డు విస్తరణకు.. హీరో బాలకృష్ణ ఇంటి స్థలం

కేఎస్‌టీడీసీ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలి

చెన్నై, అక్టోబరు 11

తమిళనాడు అభివృద్ధికి సీఎం విజయ్‌తో కలిసి పనిచేస్తానని ప్రధాని మోదీ అన్నారు. ప్రభుత్వాలు మారినా రాష్ట్ర ప్రగతి, ప్రజలకు సేవ చేయాలన్న తన సంకల్పం మారదని స్పష్టం చేశారు. ఐఐటీ మద్రాస్ ప్రాంగణంలో కేంద్రీయ విద్యాలయ గ్రౌండ్స్‌లో ఆదివారం మధ్యాహ్నం ఏర్పాటైన సభలో ఆయన రాష్ట్రంలో రూ.13 వేల కోట్ల వ్యయంతో పూర్తయిన పథకాలను ప్రారంభించారు. అంతకు ముందు ఐఐటీ మద్ర?ప్రలోని మేధో పరిశోధన కేంద్రాన్ని పరిశీలించారు. సుధా గోపాలకృష్ణన్



బ్రెయిన్ సెంటర్‌ను జాతికి అంకితం చేశారు. మానవ మెదళ్లకు సంబంధించిన త్రిమితీయ అట్ల?సల రూపకల్పన ఈ కేంద్రం ప్రత్యేకత. ఇస్కీమిక్ స్ట్రోక్‌పై పరిశోధనలకు ఉపయోగపడే 'సీ-స్ట్రోక్' అట్ల?సను కూడా ప్రధాని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మోదీతోపాటు విజయ్ కూడా పాల్గొన్నారు. చెన్నై మెట్రో రెండో దశలో భాగంగా పూందమల్లి-వడపళని సర్వీసును మోదీ, విజయ్ కలిసి ప్రారంభించారు.

పోటీ పరీక్షల రోజున ర్యాలీలకు అనుమతి వద్దు

న్యూఢిల్లీ, అక్టోబరు 11: మీడియా టుడే

కీలక పోటీ పరీక్షలు జరిగే రోజుల్లో ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలకైనా జిల్లా యంత్రాంగాలు అనుమతి నిరాకరించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) సంస్కరణలపై ఏర్పాటైన పార్లమెంటరీ ప్యానెల్ సిఫారసు చేసింది. తద్వారా ట్రాఫిక్ సజావుగా సాగేలా, శాంతి భద్రతలకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే చేసుకోవచ్చని పేర్కొంది. పరీక్ష రోజున ర్యాలీలు, ఊరేగింపులు, సభలు వంటి వాటి వలన అభ్యర్థులు పరీక్షకు హాజరవడంలో ఆలస్యం జరగవచ్చని అభిప్రాయపడింది.

ప్రజాస్వామ్యానికి సవాలు సీజేపీ, ఈసీఐల జవాబుదారీతనం

సంస్థాగత సంస్కరణలు, పరిపాలనా బాధ్యత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణ

సీతారాం ధూళిపాళ - వ్యవస్థాపక అధ్యక్షులు ది సిటిజెన్స్ కౌన్సిల్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 11:



ప్రశ్నపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా సీజేపీ (జఙీ) చురుకైన పాత్ర పోషిస్తూ, విస్తృత స్థాయిలో నిరసనలు చేపట్టడం ద్వారా ప్రజా ఉద్యమాల శక్తిని నిరూపించింది. ఈ నిరసనల ఫలితంగా కేంద్ర మంత్రి రాజీనామా చేయడం, పరిపాలనా వ్యవస్థలో మార్పులు చోటుచేసుకోవడం వంటి పరిణామాలు సంభవించాయి. అయితే, ఇటువంటి పరిణామాలతోనే సమస్య పరిష్కారమైనట్లు భావించలేం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవస్థను లోపరహితంగా తీర్చిదిద్దాలి. విద్యార్థులు ఇకపై తమ విలువైన సమయాన్ని కోల్పోకుండా, సంబంధిత పరిపాలనా యంత్రాంగం మరింత అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరించాలి.ఇదే తరహాలో, మన ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలిచిన ఎన్నికల వ్యవస్థ విషయంలో భారత ఎన్నికల సంఘం (ECI) వ్యవహారశైలి ఇప్పుడు తీవ్రమైన ఆందోళనలకు కారణమవుతోంది. తగిన నిర్మాణాత్మక, విధానపరమైన సంస్కరణలు చేపట్టకుండా, పరిపాలనా లోపాలను సరిదిద్దకుండా, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (SIR) ప్రక్రియను హడావుడిగా నిర్వహించడం అనేక ప్రశ్నలకు తావిచ్చింది. ఈ ప్రక్రియలో పరిపాలనా సంసిద్ధత, పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, పౌరుల ఓటు హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై తీవ్రమైన సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఎన్నికల సంఘం అనుసరిస్తున్న విధానం పట్ల ప్రజల్లో గణనీయమైన అసంతృప్తి వ్యక్తమవుతోంది. అదే సమయంలో, ఎన్నికల సంఘం పనితీరుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతుపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, రాజ్యాంగానికి మరియు చట్టాలకు అనుగుణంగా పనిచేయాలి. అయితే, సంస్థాగత స్వతంత్రత అనేది ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకునే రక్షణ కవచంగా మారకూడదు. రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ బద్ధమైన జవాబుదారీతనాన్ని పక్కన పెట్టకూడదు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించిందా? లేక కేంద్ర ప్రభుత్వ ప్రభావానికి లోనైందా? అన్నది ఇప్పుడు కీలకమైన ప్రశ్న. దీనికి సమాధానం ఏదైనా, ప్రస్తుత పరిణామాలు, ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి, ఎన్నికల ప్రక్రియపై వ్యక్తమవుతున్న ఆందోళనలకు తక్షణమే విశ్వసనీయమైన, పారదర్శకమైన పరిష్కారం అవసరం. ఎన్నికల సంఘం చర్యల్లో ఏమైనా అక్రమాలు లేదా అవకతవకలు జరిగినట్లు తేలితే, వాటిని సమర్థించకుండా, నిష్పక్షపాత విచారణ జరిపించి, అవసరమైన సంస్థాగత మరియు పరిపాలనా సంస్కరణలను చేపట్టడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. జవాబుదారీతనం అనేది కేవలం ఆందోళన వ్యక్తం చేయడంతో ముగియకూడదు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, సంస్థాగత వైఫల్యాలకు సంబంధించి ప్రధాన ఎన్నికల కమిషనర్ (జఙుజ) నైతిక బాధ్యత వహించాలి. నిర్ధారిత వైఫల్యాల తీవ్రత, బాధ్యత ఆధారంగా ఆయన రాజీనామా అంశాన్ని కూడా తీవ్రంగా పరిశీలించాలి. అదే సమయంలో, బాధ్యతను నిర్ధారించే ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలి.కేంద్ర ప్రభుత్వం ముందు ఇప్పుడు స్పష్టమైన ఎంపిక ఉంది. రాజ్యాంగ విలువలకు, ప్రజాస్వామ్య జవాబుదారీతనానికి, పౌరుల ఓటు హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తుందా? లేక తీవ్రమైన ప్రజా ఆందోళనలు వ్యక్తమవుతున్నప్పటికీ ఎన్నికల సంఘం చర్యలను సమర్థిస్తూనే ఉంటుందా ?నిర్ధారిత అవకతవకలను విస్మరించడం ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని మరింత దెబ్బతీస్తుంది.మన దేశ భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న యువత, ప్రజాస్వామ్య వ్యవస్థ సమగ్రతను కాపాడాల్సిన ప్రతి సంస్థను, ప్రతి అధికార వ్యవస్థను జవాబుదారీతనంతో ప్రశ్నించే హక్కు కలిగి ఉంది. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే తప్పిదాలకు మద్దతు ఇచ్చే వారిని యువత భవిష్యత్తులో క్షమించకపోవచ్చు. ప్రజాస్వామ్యం కేవలం సంస్థల స్వతంత్రతతోనే మనుగడ సాగించదు. దానికి నిజాయితీ, జవాబుదారీతనం, పారదర్శకత, ప్రజల విశ్వాసం అత్యవసరం. ఎన్నికల వ్యవస్థపై ప్రజల నమ్మకం మరింత దెబ్బతినకముందే కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం ఈ రాజ్యాంగ విలువలను కాపాడాలి.

ప్రొఫెసర్ హరగోపాల్ హిందూ మహిళపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము

శ్రీమతి రావు పద్మారెడ్డి - బీజేపీ నాయకురాలు, వరంగల్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 11:



కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్ హిందూ మహిళపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము అని శ్రీమతి రావు పద్మారెడ్డి అన్నారు.ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి నేరెళ్ల శారద గారిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది అని తెలిపారు.ఈ వ్యవహారంపై తగిన విచారణ జరిపించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అని అన్నారు.ఆర్ఎస్ఎస్ కానీ ఏ ఇతర హిందూ గ్రంథాలలో లేని మాటను చెప్పి ఒక తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి ప్రచారం చేయడం మానవ హక్కుల మేధావిగా ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.ప్రొఫెసర్ హరగోపాల్ యావత్ హిందూ సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి!.హిందూ మహిళల ఆత్మగౌరవం, హిందూ ధర్మ విశ్వాసాల పట్ల గౌరవం ప్రతి ఒక్కరి బాధ్యత. మహిళల గౌరవాన్ని, సమాజ విశ్వాసాలను కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేము.ఈ అంశంపై మహిళా కమిషన్ తక్షణమే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అని రావు పద్మారెడ్డి అన్నారు.మహిళల గౌరవం కోసం... హిందూ సమాజ ఆత్మగౌరవం కోసం మా గొంతు నిరంతరం వినిపిస్తూనే ఉంటుంది అని అన్నారు.

స్వచ్ఛమైన కోదాడే లక్ష్యం

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ఖాళీ స్థలాల్లో చెత్త వేయవద్దు.. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలి

కోదాడ, అక్టోబర్ 11 (మీడియా టుడే)–:

స్వచ్ఛమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు, బ్రిలియంట్ స్కూల్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఖాళీ స్థలంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. ఆ ప్రాంతంలో సుమారు పది ఆవులు చెత్తలోని ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థ పదార్థాలను తింటుండటాన్ని గమనించిన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల మూగజీవాల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు.కోదాడ మున్సిపాలిటీలోని 35 వార్డుల ప్రజలు ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరు సంచుల్లో సేకరించి, మున్సిపల్ చెత్త సేకరణ వాహనం వచ్చినప్పుడు పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని సూచించారు .స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రజలందరి బాధ్యత అని, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండగలరని నాయకులు పేర్కొన్నారు. స్వచ్ఛమైన కోదాడ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారూర్యాపేట జిల్లా బీజేపీ ప్రవాస కన్వీనర్ జల్లా జనార్దన్ రావు, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు బొలిశెట్టి కృష్ణయ్య, సూర్యాపేట జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కట్టుకోజు నాగేంద్ర చారి, కోదాడ పట్టణ బీజేపీ అధ్యక్షుడు గోదేశి లక్ష్మణ్, సూర్యాపేట జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి పిడతల శంకర్, చింతల నారాయణరావు, వంగాల పిచ్చయ్య, జి. సోమయ్య తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



పాత గుడిబండ శ్మశాన వాటికకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

రూ.2 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



కోదాడ,అక్టోబర్ 11 (మీడియా టుడే)–:

గుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని పాత గుడిబండ శ్మశాన వాటికకు వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.2 లక్షల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణానికి తీర్మానం చేయగా, గ్రామ ఖజానా శ్రీ సారథ్యంలో, గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని పేర్కొన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారం, ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జయసింహారెడ్డి, గ్రామ పెద్దలు ఇర్లా నరసింహారెడ్డి, కుక్కడపు సాయిదులు, వార్డు సభ్యులు సక్రు, దారా అఖిల, ఎరమళ్ల రోజా, చుక్క సుహాసిని, కుక్కడపు ఖాజా, పులి అనిత, ఎరగాని నాగశేషు గౌడ్, రాజుల లింగయ్య, ఫీల్డ్ ఆఫీసర్ భిక్షం, దారా ప్రేమ్ కుమార్, కాలితిరిపి పవన్, కాంట్రాక్టర్ నరేష్, కామాటి సూరయ్య, బాలేబైన తిరుమలితో పాటు పలువురు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

గన్నేరువరం సర్పంచ్ లక్ష్మినర్సు కాంగ్రెస్‌లో చేరిక

కండువా కప్పి స్వాగతించిన కవ్వంపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 11

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మీనర్సు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అలాగే వార్డు సభ్యులు రాములు జన, బి శ్రీనివాస్, దురుముట్ల శ్రీనివాస్, తదితరులకు కూడా ఆయన పార్టీ కండువాలు కప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి దళితులు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కట్కం తిరుపతి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మసుకు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మన్మోహన్ రావు, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్,సీహెచ్ శ్రీధర్ రెడ్డి, తిరుపతి గౌడ్, ఉప సర్పంచ్ రామంచ స్వామి విజేందర్, సతీష్,నరేందర్ పరుశరాములు, కూన కొమరయ్య, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోయిని మల్లయ్యతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నడిగూడెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు

నడిగూడెం, అక్టోబర్ 11. మీడియా టుడే:



మండలంలోని సాగర్ కాల్వ కింద గల ఆర్ -09, ఆర్ 10, ఎల్ 34, ఎల్ 35 ఎల్36 లిఫ్టుల కింద ఆయకట్టు గ్రామాలు సాగర్ నీళ్లు రాకపోవడంతో బోర్ల కింద బావుల కింద నాట్లు పెట్టి వర్షాలు రాక కరెంటు సక్రమంగా రాక నాట్లు పెట్టిన పొలాలు ఎండిపోయి నీటి సరఫరా లేని పొలాలను బీడులు ఉంచి రైతులు దిక్కుతోచని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. నాన్ ఆయకట్టు గ్రామాల రైతులు చెరువులు నిండక బోరుబావుల కింద పొలాలు చేసి కరెంటు సక్రమంగా అందక వేసిన పంట పొలాలు ఎండిపోయి లక్షల్లో పెట్టుబడులు పెట్టి నష్టపోయి తీవ్ర ఆవేదనతో కొట్టుమిట్టాడుతున్నారు పత్తి ,కంది మరియు పెసర తదితర పంటలు వేసి ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు రాక తదితర పంటలన్నీ రైతు చేతి కందక రైతులంతా తీవ్ర ఆవేదనతో అవస్థలు పడుతున్నారు అదేవిధంగా రైతుకూలీలకు గ్రామాలలో సరిపడా పని లేక అగమ్య గోచరంగా అల్లాడుతున్నారు కావున మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి మండల ప్రజలను ఆదుకోవాలని బి ఆర్ ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు అన్నారు. లేని ఎడల మండలంలో టిఆర్ఎస్ పార్టీ తరఫున ధర్నాలు బంద్ లు రాస్తారోకోలు నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచైనా సరే కరువు మండలంగా ప్రకటించే వరకు పోరాడతామన్నారు

ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థినికి సాయం అందించిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 11):

అచ్చంపేట పట్టణానికి చెందిన ఝాన్సీ కి ఎంబిబిఎస్ సీటు రావడంతో తిరుపతి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్టిసి కండక్టర్ నందకుమార్ విద్యార్థినిని కలిసి ఆమె తండకి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నందకుమార్ మాట్లాడుతూ మంచిగా చదువుకొని నిరుపేద కుటుంబాలను గుర్తించి మీ వంతుగా వారికి ఉచిత వైద్య సేవలు అందించాలని ఝాన్సీ కి సూచించారు.

ప్రమాణ స్వీకార మహోత్సవ ఏర్పాట్లనుపరిశీలించిన ఎమ్మెల్యే

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 11):



ఈనెల 15వ తేదీన ఉదయం 12:30 గంటలకు అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఏర్పాట్లు పూర్తి చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశించారు .ప్రమాణ స్వీకారం మహోత్సవానికిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విచ్చేస్తున్నా సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడలలో గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలి

క్రీడలతో స్నేహబంధాలు ఏర్పడుతాయి

టీపీసీసీ డెలిగేట్ సభ్యుల లక్ష్మినారాయణ రెడ్డి

నడిగూడెం, అక్టోబర్ 11. మీడియా టుడే:



క్రీడలలో గెలుపు- ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకోవాలని టీపీసీసీ డెలిగేట్ సభ్యులు లక్ష్మినారాయణ రెడ్డి అన్నారు.జిల్లా పరిషత్ బాలుర పాఠశాలో ఏఎన్ఆర్ సౌజన్యం తో ఏర్పాటు చేసిన ఉత్తమ్ పద్మావతి ప్రీమియర్ క్రికెట్ జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ లీగ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలతో క్రీడాకారులకు మానసిక,శారీరక,ఐక్యత ఏర్పడుతుందని అన్నారు. జాతీయ స్థాయి క్రీడలు ఒక గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. క్రీడలలో పక్షపాతం లేకుండా నిపక్షపాతంగా నిర్వహించాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ కవిత నాగరాజు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, ఏఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నాగేందర్ రెడ్డి,బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు కాసాని శివ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు మీరాజుద్దీన్, పీడీ ప్రకాష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మూర్తి, నిర్వహకులు సతీష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో అక్టోబర్ 17 న బతుకమ్మ, అక్టోబర్ 20 న దసరా,జమ్మి పూజ,రావణదహన కండ



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 11 :

రామచంద్రాపురం డివిజన్ మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, గ్రామ పురోహితులు బాలకృష్ణ పంతులు, సభ్యులు ఏర్పాటు చేసిన బతుకమ్మ, దసరా, జమ్మి పూజ, రవాణదహనకాండ కొరకు తేదీలను ఖరారు చెయ్యడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గ్రామ పెద్దలు, అన్ని కులస్తుల పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటులో ముఖ్య అతిథిగా పాల్గొని అందరి సమక్షంలో, అందరి అంగీకారంతో అక్టోబర్ 17న బతుకమ్మ సాయంత్రం 05:30 గంటలకు, 20న దసరా, జమ్మి పూజ సాయంత్రం 05:35 గంటలకు రావణదహన కాండ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,అన్ని సంఘాల కులస్థులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో పర్యావరణ కార్యకర్తలకు ప్రాధాన్యమివ్వాలి

ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎస్సీహెచ్ రంగయ్య

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 11



హైదరాబాద్ సమాజ ప్రగతికి పర్యావరణం గుండెకాయ వంటిదని, భావితరాల మనుగడకు ప్రకృతి పరిరక్షణే పునాది అని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీహెచ్ రంగయ్య పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల నిబద్ధత, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తులకు రాజకీయ పార్టీలు అభ్యర్థులుగా అవకాశం కల్పించాలని ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.వాతావరణ మార్పులు, నీటి కొరత, కాలుష్యం, తగ్గిపోతున్న పచ్చదనం వంటి సమస్యలను ఎదుర్కోవాలంటే పర్యావరణంపై అవగాహన కలిగిన ప్రజాప్రతినిధులు స్థానిక పాలనలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పర్యావరణ కార్యకర్తలకు ప్రాతినిధ్యం కల్పిస్తే చెరువుల సంరక్షణ, వర్షపు నీటి యాజమాన్యం, మొక్కల పెంపకం, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు తీసుకునే వీలుంటుందని తెలిపారు.స్థానిక సమస్యలపై ప్రజాప్రతినిధులు గళమెత్తినప్పుడే ఉన్నతస్థాయి పాలకులు, చట్టసభల దృష్టికి వాటి తీవ్రత చేరుతుందన్నారు. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే స్థానిక ఎన్నికల్లో పర్యావరణ భావజాలం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తామని రాజకీయ పార్టీలు ప్రకటించాలని, ప్రజలు కూడా ప్రకృతిని కాపాడే నాయకులను గెలిపించి భావితరాల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

శివారు వెంకటాపూర్ లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

మర్కుక్ అక్టోబర్ 11 మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా మొదలయ్యాయి.ముఖ్యఅతిథిగా మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ పాల్గొన్నారు మొదటి రోజు చింతకాయల ప్రవీణ్ హరిప్రియ దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని పురోహితులు శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. .అనంతరం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు,దుర్గ మాత ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు

హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు..

పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,వరంగల్,అక్టోబర్ 11



రంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నిర్వహించిన హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మనోహరమైన అలంకరణతో పూజా ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జై మాతా దీ నినాదాలతో పరిసర ప్రాంతమంతా భక్తిమయంగా మారింది. మహిళలు, యువత, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు.హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు హిందూ సంప్రదాయాలు, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంతోపాటు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్నాయి. అమ్మవారి దివ్య అలంకరణ, భక్తుల విశేష పాల్గొనడంతో కార్యక్రమం భక్తిపారవశ్యంతో సాగింది.

ఫిలడెల్ఫియా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉత్తర భారత విద్యా యాత్ర

మహబూబ్‌నగర్, అక్టోబర్ 11 (మీడియా టుడే):



తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యా వారధి, కలాం డైరీ, సంకల్ప సిద్ధి కార్యక్రమాల్లో ఎంపికైన విద్యార్థులకు ఉత్తర భారత విద్యా యాత్రను నిర్వహిస్తున్నారు.అక్టోబర్ 11 నుంచి 18 వరకు జరిగే ఈ యాత్రలో 23 పాఠశాలలకు చెందిన 49 మంది విద్యార్థులు, ఆరుగురు ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు.యాత్రలో భాగంగా విద్యార్థులు ఢిల్లీతో పాటు ఉత్తర భారతదేశంలోని ప్రముఖ చారిత్రక, సాంస్కృతిక, విద్యా ప్రదేశాలను సందర్శించనున్నారు. ప్రత్యక్ష అనుభవం ద్వారా చరిత్ర, సంస్కృతి, వారసత్వంపై అవగాహన పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, స్వతంత్ర ఆలోచన, ఉన్నత లక్ష్యాలపై స్ఫూర్తిని కల్పించడమే ఈ యాత్ర ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ విద్యా యాత్రకు పాలమూరు ఎన్నారై ఫోరం, ఫిలడెల్ఫియా తెలంగాణ అసోసియేషన్, డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ సహకారం అందిస్తున్నాయి.కార్యక్రమంలో డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీధర్, ఎన్నారై ఫోరం కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, సురేఖ, అనురాధ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గాగిరెడ్డిపల్లె రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కలువల రాజేశ్వర్ రెడ్డి ఎన్నిక

చిగురుమామిడి మండల రిపోర్టర్ :
మీడియా టుడే , అక్టోబర్ 11

మండలంలోని గాగిరెడ్డిపల్లె గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కలువల రాజేశ్వర్ రెడ్డిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు.ఉపాధ్యక్షులుగా అన్నాడి నరసింహారెడ్డి, కార్యదర్శిగా అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, కోశాధికారిగా సింగిరెడ్డి మహేందర్ రెడ్డి,డైరెక్టర్లుగా సింగిరెడ్డి శంభురెడ్డి, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, కలువల రాజు,సింగిరెడ్డి జనార్దన్ రెడ్డి,సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,బద్దం కార్తీక్ రెడ్డిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కలువల రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు.రెడ్డి సంఘం సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చిన అందుబాటులో ఉంటామన్నారు.గాగిరెడ్డిపల్లి రెడ్డి సంఘంలో దాదాపు 90మంది సభ్యులు ఉన్నట్లు పేర్కొన్నారు.రెడ్డి సంఘం సభ్యులమంతా ఐకమత్యంతో కలిసి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న రెడ్డి సంఘం సభ్యులందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

ఓటర్ నమోదు అనేది కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదు ప్రజాస్వామ్యంలో తమ బాధ్యత

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి

ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా చిలుకూరు మండల కేంద్రంలో ఓటరు నమోదు అవగాహన సదస్సు

-- మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారు

చిలుకూరు,అక్టోబర్ 11 మీడియా టుడే

ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించేందుకు కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారు చిలుకూరు మండల కేంద్రంలో మండల నాయకులతో కలిసి ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులకు దిశానిర్దేశం చేస్తూ, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను నాయకులందరూ సమన్వయంతో చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ గారు మాట్లాడుతూ, పట్టభద్రుల ఓటరు నమోదు అనేది కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో తమ హక్కులను పరిరక్షించుకోవడానికి, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి లభించిన కీలకమైన అవకాశమని పేర్కొన్నారు. ఓటు హక్కు ద్వారా పట్టభద్రులు తమ సమస్యలను ప్రజాస్వామ్య వేదికలపై వినిపించే అవకాశం ఉంటుందని, అందువల్ల అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. విద్యావంతులైన యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్నవారు, వివిధ వృత్తుల్లో కొనసాగుతున్న పట్టభద్రులు తమ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని సూచించారు. ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, విద్యారంగ సమస్యలు, ఉద్యోగుల హక్కులు, పట్టభద్రుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై సమర్థవంతమైన చర్చ జరగాలంటే పట్టభద్రులు ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం అవసరమని తెలిపారు. ఓటరు నమోదు విషయంలో ఎవరూ అలసత్వం ప్రదర్శించకూడదు. చివరి క్షణం వరకు వేచి చూడకుండా ఇప్పటి నుంచే గ్రామాల వారీగా, వార్డుల వారీగా అర్హులైన పట్టభద్రులను గుర్తించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి. ప్రతి నాయకుడు తన పరిధిలోని పట్టభద్రులను కలిసి, ఓటరు నమోదుకు సంబంధించిన ప్రాధాన్యతను వారికి వివరించి, అవసరమైన విధానాన్ని తెలియజేయాలని కోరారు. ఇప్పటికే ఓటరుగా నమోదైనవారిని, ఇంకా నమోదు కానివారిని గుర్తించి, అర్హులైన వారు ఎవరూ మిగిలిపోకుండా సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. రానున్న సాధారణ ఎన్నికలకు ప్రజల్లో పార్టీ పట్ల ఉన్న ఆదరణను అంచనా వేసుకునే రాజకీయ ప్రాధాన్యత కలిగిన ఎన్నికగా పట్టభద్రుల



ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ శ్రేణులు భావించాలని బొల్లం మల్లయ్య యాదవ్ గారు అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం -- వరంగల్ -- నల్గొండ ఉమ్మడి జిల్లాల పరిధిలో కోదాడ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని ఆయన కోరారు. ఈ లక్ష్య సాధనకు ఓటరు నమోదు కార్యక్రమమే తొలి అడుగు అని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు బాధ్యత తీసుకొని పట్టభద్రులను గుర్తించడం, వారితో సమావేశాలు నిర్వహించడం, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిరంతరాయంగా చేపట్టాలని తెలిపారు.

ఘనంగా దుర్గాభవాని అమ్మవారి ఆగమన శోభాయాత్ర

చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఇందుర్తిలో కొలువుదీరన అమ్మవారు

చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 11 :

ఇందుర్తి గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ దుర్గాభవాని అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం రోజున అత్యంత వైభవంగా ప్రారంభం అయినవి ఇందులో భాగంగా శనివారం రోజు రాత్రి దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో అమ్మవారి ఆగమన శోభాయాత్ర నిర్వహించారు. గ్రామా కూడలి చౌరస్తా నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర ప్రధాన వీధుల గుండా దుర్గామాత మండపల వరకు డీజే మహిళల కోలాటం డప్పు చప్పుల తో బాణసంచా పేలుస్తూ కోలాహలంగా సాగింది. భక్తుల భక్తిశ్రద్ధల మధ్య సాగిన ఈ యాత్ర గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.శోభాయాత్ర అనంతరం, అమ్మవార్ల మండపాలు లైటింగ్ స్వాగతం తోరణాలతో ముస్తాబు చేశారు ఇందుర్తి గ్రామం లోని ఆరు పాయింట్లలో ఏర్పాటు చేశారు చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపంలో దుర్గాభవాని అమ్మవారు సర్వాంగ సుందరంగా తీర్చి దిద్ది కొలువుదీరయి. ఈ సందర్భంగా ఆయా మండపంలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించరు. ఉదయంభక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించరూ గ్రామపంచాయతీ



చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు 11 మంది సభ్యులు అమ్మ భవాని మాలలతో పాటు కండువాలను ధరించారు ప్రత్యేక పూజల అనంతరం గ్రామపంచాయతీ చౌర స్తా వద్ద మహా అన్నదాన కార్యక్రమం ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలి

కాంగ్రెస్ ఎస్సీ విభాగం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేత

చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 11 న్యూస్

దళితుల అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎస్సీ విభాగం నాయకులు అహర్నిశలు కృషి చేయాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ క్యారగారి శ్రీధర్‌తో కలిసి అజీజ్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ బేగరి సుశాంత్‌తో పాటు మండల, మున్సిపల్ ఎస్సీ విభాగం అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పామేన భీమ్ భరత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనలో భాగంగా రైతులు, మహిళలు, యువత, పేదలు, సామాన్య ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు దళితుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని కోరారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నూతనంగా నియమితులైన ఎస్సీ విభాగం నాయకులుచేవెళ్ల నియోజకవర్గంలోని వివిధ స్థాయిల్లో ఎస్సీ విభాగం బాధ్యతలు చేపట్టిన నాయకులకు నియామక పత్రాలు అందజేశారు.బేగరి సుశాంత్ -- చేవెళ్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడుఅంతారం నర్సింలు -- రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుకనగళ్ల రాజు -- చేవెళ్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుఅనిల్ కుమార్ -- చేవెళ్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుపెంటాల సాయిలు -- చేవెళ్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుపడాల జనార్దన్ -- చేవెళ్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిచౌక్కుంపేట రామస్వామి -- చేవెళ్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగణపురం రాములు -- చేవెళ్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుపోతురాజు నవీన్ -- చేవెళ్ల మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడుతొంట రాములు -- షాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుపాల్గుట్ట నర్సింలు -- శంకర్‌పల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుకుంటి దేవయ్య -- శంకర్‌పల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడుడి. నర్సింలు -- నవాబ్‌పేట్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుఎం. దాస్ -- మొయినాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుపుల్లగల్ల కుమార్ -- మొయినాబాద్ మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడుపార్టీ నాయకులకు కృతజ్ఞతలునూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు తమకు అవకాశం కల్పించిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ క్యారగారి శ్రీధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, దళితుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శులు రామ్ రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు పెంట రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, మొయినాబాద్ మాజీ మండల అధ్యక్షుడు మానయ్య, షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్, షాబాద్ సర్పంచ్ అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యం, మొయినాబాద్ ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, గన్నెపాగ నర్సింగ్ రావు, విఠల్ యాదవ్, బిక్షపతి, డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి, బద్దం కృష్ణ రెడ్డి, శంకర్‌పల్లి మండల ఉపాధ్యక్షుడు నసీరుద్దీన్, డైరెక్టర్ రవీందర్ రెడ్డి, గణపురం ప్రసాద్, సంజయ్, దయానంద్ గౌడ్, చంద్రశేఖర్, శశికిరణ్, నవీన్, గూడూరు శ్రీను తదితర కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ విభాగం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీరత్-ఉన్-నబీ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే

బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 11 న్యూస్

బడంగ్‌పేట్ సర్కిల్--16 ముస్లిం మైనారిటీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండో సీరత్-ఉన్-నబీ వేడుకలు, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం బాలాపూర్‌లోని అల్ యాసీన్ కాలనీ, గణేష్ చౌక్ సమీపంలోని టీవై రాయల్ ప్యాలెస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ుహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి జీవితం, బోధనలు, ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి గొప్ప విలువలను స్మరించుకుంటూ ఈ వేడుకలను నిర్వహించారు. యువతలో సత్ప్రవర్తన, సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు సమాజంలో మత సామరస్యం, ఐక్యతను బలోపేతం చేయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి--16 ముస్లిం మైనారిటీల సంక్షేమ సంఘం కోర్ టీమ్ అధ్యక్షుడు షరీఫ్ అబ్దుల్లా యమాని, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అఖీల్, ఉపాధ్యక్షుడు డా. రఫీక్ మహమ్మద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అష్ఫల్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులు మహమ్మద్ అన్వర్ జియా, మహమ్మద్ ఫయాజుద్దీన్, కోశాధికారులు మహమ్మద్ మహమూద్ అలీ, జమీల్ అహ్మద్‌తో పాటు కమిటీ సభ్యులు, ముస్లిం మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.సీరత్-ఉన్-నబీ సందేశాన్ని ప్రజల్లోకి



తీసుకెళ్లడం, పరస్పర గౌరవం, సోదరభావం, మత సామరస్యాన్ని పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

బడంగ్‌పేట్‌లో క్రీడా మైదానం, మల్లన్న మోటార్స్ ప్రారంభం


యువత క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 11 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్‌లో క్రీడా మైదానంతో పాటు మల్లన్న మోటార్స్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారవేత్తలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుస్ఫూర్తిని అలవర్చుకోవడానికి దోహద పడతాయని పేర్కొన్నారు. క్రీడా మైదానం అందుబాటులోకి రావడంతో స్థానిక యువతకు తమ ప్రతిభను చాటుకునేం దుకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అనంతరం మల్లన్న మోటార్స్‌ను ప్రారంభించారు. ఈ సంస్థ అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు వాహనాలకు సంబంధించిన సేవలు చేరువకానున్నాయి. స్థానికంగా వ్యాపార కార్యకలాపాలు విస్తరించడంతో పాటు ఆర్థికాభివృద్ధికి దోహదపడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.బడంగ్‌పేట్ ప్రాంతంలో క్రీడా సదుపాయాల కల్పనతో పాటు స్థానిక వ్యాపారాల అభివృద్ధికి ప్రాధాన్యత లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. యువతకు క్రీడా అవకాశాలు కల్పించడం, ప్రజలకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావడం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రేపటి పెన్షనర్స్ ధర్నా విజయవంతం చేద్దాం



చిన్నంబావి
మీడియా టుడే
అక్టోబర్ 11

చిన్నంబావిమండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా పనిచేసి ఇటీవలే పదవీవిరమణ చేసిన రవీందర్ రెడ్డి ఆదివారం చిన్నశీబావి మండల కేంద్రంలో కలసిన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ – ఈ మంగళవారం హైదరాబాద్ సచివాలయం ముందు తలపెట్టిన పెన్షనర్స్ ధర్నా గురించి ముచ్చటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడచిపోయినా పెన్షనర్స్ డిమాండ్స్ నెరవేరడం లేదు. మేము కొత్తగా గోంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదు. రిటైర్ తర్వాత న్యాయంగా రావాల్సిన బెనిఫిట్స్ అమలుచేయాలని కోరుతున్నాము. డబ్బులు సకాలంలో మంజూరి చేస్తే ఇల్లు లేనివాళ్లు చిన్న ఇల్లు కట్టుకుంటారు. కూతుళ్ళ పెళ్లిళ్లు చేస్తారు. అనారోగ్యంతో బాధ పడుతున్న వారు మంచి డాక్టర్ తో చికిత్సచేయించుకుంటారు. భవిష్యత్తులో జీవితం ఎలాంటి ఒడిదుడుకులు రాకుండా కొంత పొదుపు చేసుకుని అత్యవసర పనులకు ఖర్చు చేసుకుంటారు. మరీ ముఖ్యంగా హెల్త్ కార్డ్స్ తిరస్కరిస్తున్నశీదున అనేక హాస్పిటల్స్ లో అటు ఉచిత వైద్యం అందక,ఇటు డబ్బులు చేతిలో లేక ఎందరో ప్రాణాలు పోతున్న విషయం మనం పేపర్లలలో చూస్తున్నాము. టివి లలో వింటూనే ఉన్నాము. ప్రతినెలా వచ్చే కొద్దిపాటి పెన్షన్ డబ్బుల నుంచి ఆరోగ్య ట్రీట్మెంట్ నిమిత్తం 1.5 శాతం మినహాయించి మంజూరు చేస్తున్నారు. అయినా, హాస్పిటల్స్ లలో సరియైన రెస్పాన్స్ లేదు. ఎప్పటినుంచో అమలు చేయాల్సిన పిఆర్సిసి అమలు ఎక్కడ వేసిన కొంగళి అక్కడే అన్న చందంగా తయారైశీది పరిస్థితి. ఇక ఆరు డిఏ లకు గాను కేవలం రెండు ఇచ్చి ఏడ్చే వాడి కళ్ళు తుడిచినట్టు చేశారు.గట్టిగ ప్రశ్నించే నాయకులు కరువయ్యారు. అమాయక పెన్షనర్స్ ని ముందుకు తోసి సరయిన సమయానికి పక్కకి తప్పుకుంటున్నారు. ఇకనైనా పెన్షనర్స్ నిజమైన, నిఖార్సు అయిన నాయకులను నమ్ముకుని ఎవరో వస్తారని, ఏదో చేస్తారని అందర్నీ గుడ్డిగా నమ్మకుండా మనం అందరశీ ఏ యూనియన్లో ఉన్న అందరం ఐక్యమత్యంతో ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు.మంగళవారం జరిగే ధర్నా కార్యక్రమంలో పెన్షనర్స్ అందరం పాల్గొని, మన హక్కులు సాధించే దిశగా కలిసి పోరాడుదాం అన్నారు.

నిజాలను ప్రశ్నించే కలానికి అడ్డంకులెందుకు?

అవినీతిని వెలికితీసే జర్నలిజమే లక్ష్యం కావాలి -వార్తలపై విమర్శలు సరే.. వ్యక్తిత్వ హననం తగదు

సోషల్ మీడియా ప్రచారమే జర్నలిజం కాదు- ప్రజల పక్షాన నిలిచే కలానికి అండగా నిలవాలి

అధికారుల అవినీతిని ప్రశ్నిస్తే లక్ష్యంగా చేసుకుంటారా?



మణుగూరు, అక్టోబర్ 11 (మీడియా టుడే):

జర్నలిస్టులు రాసే ప్రతి వార్తలోనూ నిజా నిజాలను వెలికి తీసి ఎంతో కష్టపడుతూ వార్తా సేకరణ చేస్తుంటారు. కానీ వారు చేసేటివన్నీ తప్పుడు వార్తలని కొందరు సోషల్ మీడియాలో పెట్టడం సమంజసం కాదని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) మణుగూరు సబ్ డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. అధికారుల అక్రమాలను ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, అవినీతిని బట్టబయలు చేసేందుకు ప్రయత్నించే జర్నలిస్టులపై కొందరు చేస్తున్న ప్రచారాలు సరైనవి కాదన్నారు. ప్రజల పక్షాన నిలిచి వాస్తవాలను వెలికితీసే జర్నలిజాన్ని ప్రోత్సహించాల్సింది పోయి, ప్రశ్నించే గొంతులను లక్ష్యంగా చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాల్లో లోపాలున్నా, అధికారుల పనితీరులో అవకతవకలున్నా వాటిని ఆధారాలతో ప్రశ్నించడం జర్నలిస్టుల బాధ్యత అన్నారు. అయితే కొందరు వ్యక్తులు తమకు నచ్చని విలేకరులు రాసే వార్తలను తప్పుబడుతూ, వాటిపై అధికారుల వద్ద ఫిర్యాదులు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వార్తలోని వాస్తవాలను పరిశీలించకుండా వ్యక్తిగత అభిప్రాయాలతో ఒకరిని తప్పుబట్టడం వృత్తిపరమైన విలువలకు విరుద్ధం అని ఆయన ఖండించారు. ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాలు సమాచార వ్యాప్తికి కీలక వేదికలుగా మారాయి. అయితే ప్రతి అంశాన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రచురించడం, తానే గొప్ప జర్నలిస్టునని చెప్పుకోవడం మాత్రమే వృత్తికి కొలమానం కాదు, క్షేత్రస్థాయిలో పరిశీలన, ఆధారాల సేకరణ, ప్రజా సమస్యలపై అవగాహన, వార్తల నిర్ధారణ, బాధ్యతాయుతమైన రచన జర్నలిజానికి ప్రాథమిక ప్రమాణాలు. సామాజిక మాధ్యమాల్లో ప్రచురించే సమాచారానికీ వాస్తవ నిర్ధారణ అవసరమే. అధికారులతోనైనా, రాజకీయ నాయకులతోనైనా జర్నలిస్టులకు వృత్తిపరమైన సంబంధాలు ఉండవచ్చు. కానీ ఆ సంబంధాలు వార్తల స్వతంత్రతను ప్రభావితం చేయకూడదు. వార్తలను ప్రచారం చేస్తామనే పేరుతో వ్యక్తిగత ప్రయోజనాలు పొందుతున్నారనే ఆరోపణలు ఉంటే, వాటిని ఆధారాలతో పరిశీలించాలని అన్నారు. ఆధారాలు లేకుండా ఎవరిపైనా ఆరోపణలు చేయడం కూడా సమర్థనీయం కాదని, ఒక జర్నలిస్టు రాసిన వార్త తప్పని భావిస్తే సంబంధిత ఆధారాలతో ఖండించాలి పేర్కొన్నారు. అవసరమైతే అధికారికంగా ఫిర్యాదు చేయాలి అంతేగానీ వ్యక్తిగత విభేదాలను వృత్తిపరమైన వివాదాలుగా మార్చి ఇతరుల ప్రతిష్ఠను దెబ్బతీయడం తగదన్నారు. అదే సమయంలో విమర్శలను ఎదుర్కొనే జర్నలిస్టులు కూడా తమ వార్తల్లో వాస్తవాలు, ఆధారాలు ఉండేలా జాగ్రత్తపడాలి. ప్రజాస్వామ్యంలో జర్నలిజం ప్రజల గొంతుకగా నిలవాలన్నారు. అవినీతిని ప్రశ్నించే కలాన్ని భయపెట్టే ప్రయత్నాలు ఉండకూడదని, తప్పులను ఎత్తిచూపే హక్కుతో పాటు, విమర్శలను వాస్తవాల ఆధారంగా ఎదుర్కొనే బాధ్యత కూడా ప్రతి విలేకరిపై ఉందన్నారు. వ్యక్తిగత ప్రచారాలకూ, పరస్పర నిందారోపణలకూ ప్రాధాన్యమివ్వకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే జర్నలిజానికి గౌరవం పెరుగుతుందని తెలియజేశారు.

సింగరేణి సంస్థను కాపాడుకునేందుకే బీఆర్ఎస్ పోరాటం

- ఆనాడు కేసీఆర్ గ్లోబల్ సంస్థగా మార్చాలని చూస్తే - ఈనాడు జేబు సంస్థగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులు

- సంస్థ రాష్ట్ర వాటాలో 10శాతం అమ్మాలనే ఆలోచన చేస్తుండ్లు - కార్మికుల ప్రయోజనాల కోసం సింగరేణి కార్మిక గర్జన

- మాజీ ఎంపీ, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్



మంథని, అక్టోబర్ 11 (మీడియా టుడే):

మన ప్రాంతాన్ని, మన సంస్థను కాపాడుకోవాలన్నదే బీఆర్ఎస్ ఆలోచన అని, అందుకోసమే పోరాటం చేస్తున్నామని మాజీ ఎంపీ, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. ఆదివారం మంథని పట్టనంలోని రాజగృహ లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్తను బడేబాయ్ నరేంద్ర మోడీ చోటే బాయ్ రేవంత్‌రెడ్డి మిడిల్‌బాయ్ కిషన్‌రెడ్డి ముగ్గురు కలిసి సింగరేణిని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈనాడు తెరవెనుక చర్చలు జరుపుతూ సంస్థ 51శాతం రాష్ట్ర వాటాలో 10 నుంచి15శాతం అమ్ముదామా అనే ఆలోచన చేస్తున్నారని అన్నారు. రెండేళ్ల కాలంలోనే సింగరేణి సంస్థను నాశనం చేశారని ఆయన వాపోయారు. గతంలో కేసీఆర్ సింగరేణి సంస్థను మరింత విస్తరింప జేయాలనే గొప్ప ఆలోచనతో సీఎండీని అనేక దేశాలు పంపించారని, దేశంలోని ఇతర రాస్ట్రాలకు విస్తరించాలనే గొప్ప ఆలోచన చేశారన్నారు. సంస్థను గ్లోబల్ ఆర్గనైజేషన్ చేయాలని చూస్తే ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం జేబు సంస్థగా మార్చుకున్నారని, ఇందులో అందరూ వాటాదారులేని, ముఖ్యమంత్రితో సహా మంత్రులు శ్రీధర్‌బాబు అడ్లూరి లక్ష్మన్, వివేక్‌లకు వాటా ఉన్నయి కనుకనే మాట్లాడుతలేరన్నారు. ఈ ప్రాంత ఓట్లతో గెలిచిన వారు ఎందుకు మాట్లాడుతలేరో అర్థం చేసుకోవాలన్నారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడటం కోసమే బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, ఇందులో బాగంగా ఈనెల 14న రామగుండం లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభ పెట్టినట్లు తెలిపారు. ఈ సభ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కార్మికులకు మేలు చేయాలన్నదే లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు మెడికల్ బోర్డు పెట్టలేదని, ఎవరైనా వెళ్తే వెనక్కి పంపిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 76జీఓ కింద 30వేల కుటుంబాలకు జాగలు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో జీఓ ద్వారా ఒక్కరికి పట్టా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కార్మికుల ఓట్ల కోసం అనేక హమీలు ఇచ్చారని, అందులో ఒక్కటి అమలు చేయకుండా కార్మిక లోకాన్ని మోసం చేశారన్నారు. అంతేకాకుండా సింగరేణి సంస్థ లాబాల్లో గణనీయంగా వాటాలు ఇచ్చిన చరిత్ర కేసీఆర్‌దేనని, కానీ ఈనాడు లాబాల్లో వాటా చూపిస్తూ కోత విధిస్తున్నారని అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. ఈ క్రమంలో రామగుండంలో నిర్వహించే సింగరేణి కార్మిక గర్జనకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు....

గిరిజన హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్మిస్తాం

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభల పిలుపు.. 50 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం. ధర్మనాయక్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. శ్రీరాం నాయక్ ఎన్నిక



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 11

గిరిజనుల హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని తెలంగాణ గిరిజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఫలక్‌నుమాలోని రవీందర్ నాయక్ నగర్‌లో అక్టోబర్ 10, 11 తేదీల్లో నిర్వహించిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, ప్రభుత్వ హామీల అమలుపై పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. 50 మందితో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గిరిజన సమస్యలపై పోరాటానికి పిలుపు

మహాసభలకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బంగ్యా భూక్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఎం. ధర్మనాయక్, భూక్య వీరభద్రం, ఎం. బాలు నాయక్, గుగులోత్ భీమా సాహెబ్, ఎర్ర నాయక్, అచ్చాలి బాయి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీరాం నాయక్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టి ప్రసంగించగా, భూక్య వీరభద్రం తీర్మానాలను ప్రవేశపెట్టారు.తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి. అబ్బాస్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తదితరులు మహాసభలో ప్రసంగించారు. వాంకుడోత్ వీరన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పలు కీలక తీర్మానాలకు ఆమోదం

గిరిజనుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మహాసభలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని తీర్మానించారు.కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్‌లో గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయడానికి కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.
పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని కోరారు.మైదాన ప్రాంత గిరిజనుల కోసం ఐదు ఐటీడీఏలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మూడు గిరిజన కార్పొరేషన్లను ఏర్పాటు చేసి రూ. 1,500 కోట్లు కేటాయించాలని కోరారు.ట్యాంక్‌బండ్‌పై ఠానూ నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు.గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.లంబాడీ భాషను గుర్తించి రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు.ఇవే కాకుండా మరో ఆరు గిరిజన సమస్యలపై తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.50 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికమహాసభల్లో భాగంగా తెలంగాణ గిరిజన సంఘం నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం. ధర్మనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆర్. శ్రీరాం నాయక్ ఎన్నికయ్యారు.కార్యదర్శివర్గ సభ్యులు:గుగులోత్ భీమా సాహెబ్ -- కరీంనగర్అశోక్ -- నాగర్‌కర్నూల్‌మూడ్ రవి నాయక్ -- నల్గొండమాలోత్ కిషన్ -- మహబూబాబాద్‌బాల్య నాయక్ -- వనపర్తిరాష్ట్ర సహాయ కార్యదర్శులుగా:. భూక్య వీరభద్రం -- ఖమ్మం జిల్లా7. మూడ్ బాలు నాయక్ -- హైదరాబాద్ సౌత్8. వాంకుడోత్ వీరన్న -- హనుమకొండ9. ఎర్ర నాయక్ -- నల్గొండ10. అరుణ్ నాయక్ -- రాష్ట్ర కేంద్రం11. మహిళా ప్రతినిధి -- కోఆప్షన్‌మొత్తం 15 మంది కార్యదర్శివర్గ సభ్యులు, 35 మంది రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిపి 50 మందితో నూతన కమిటీ ఎన్నికైంది. గిరిజనుల హక్కుల పరిరక్షణ, భూమి సమస్యల పరిష్కారం, విద్యా--ఉపాధి అవకాశాల సాధన, ప్రభుత్వ హామీల అమలు కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ఐక్యంగా ఉద్యమించాలని మహాసభ నాయకులు పిలుపునిచ్చారు.

గురునానక్ లో ఘనంగా ముగిసిన జాతీయ స్థాయి హ్యాకథాన్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11(మీడియా టుడే)

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్యాసంస్థలో ×జుజుజు, +చీ× ఆధ్వర్యంలో నిర్వహించిన 'టెక్ హోరిజోన్ 2.0 -- జాతీయ స్థాయి హ్యాకథాన్ 2ఖ26' విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో 11 రాష్ట్రాలకు చెందిన 294 బృందాల నుంచి 1,331 మంది విద్యార్థులు పాల్గొని, 12 సాంకేతిక రంగాల్లో వినూత్న ఆలోచనలు, పరిష్కారాలను ప్రదర్శించారు.ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (జూజ×) డైరెక్టర్ కల్నల్ హర్పాల్ సింగ్ గ్రేవాల్ ముఖ్య అతిథిగా పాల్గొని, వాస్తవ ప్రపంచ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలని విద్యార్థులకు సూచించారు.గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్, గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ వైస్ చైర్మన్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, సంస్థల మేనేజింగ్



డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. సైనీ విద్యార్థుల సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను అభినందించారు.హ్యాకథాన్‌లో టీమ్ నోవాజెనెసిస్ ప్రథమ బహుమతిగా రూ. 1.25 లక్షలు, టీమ్ ఇన్ఫినిటీ ద్వితీయ బహుమతిగా రూ. 50 వేలు, టీమ్ ది నైస్ గైస్ తృతీయ బహుమతిగా రూ. 25 వేలు గెలుచుకున్నాయి. వివిధ సాంకేతిక విభాగాల్లో ప్రతిభ కనబరిచిన బృందాలకు ఒక్కొక్కరికి రూ. 13 వేల చొప్పున డొమైన్ ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జీఎన్ఐటీసీ డైరెక్టర్ డాక్టర్ ఎస్. శ్రీనాథ రెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రిషి సయాల్, డీన్-- ఆర్ అండ్ డీ డాక్టర్ ఎస్.వి. రంగనాయకులు, సీఎస్ఈ (సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్) విభాగాధిపతి డాక్టర్ సి. సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు, బృంద స్ఫూర్తి, పరిశ్రమలు--విద్యాసంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించడమే ఈ హ్యాకథాన్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

బోధ రఘుమారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న చిగిరింత నరసింహారెడ్డి

రావిర్యాలలో జరిగిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)
అక్టోబర్ 11 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని తుక్కుగూడ డివిజన్ రావిర్యాల గ్రామంలో కీ.శే. బోధ రఘుమారెడ్డి గారి దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి హాజరై, దివంగత బోధ రఘుమారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ డివిజన్ అధ్యక్షుడు బోధ పాండురంగారెడ్డి, కోలన్ తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా సీరత్-ఉన్-నబీ వేడుకలు

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను

అలవర్చుకోవాలి: చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి)
అక్టోబర్ 11 న్యూస్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్‌లో బడంగ్‌పేట్ సర్కిల్ ముస్లిం మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీరత్-ఉన్-నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీవై రాయల్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్వయంగా బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు విద్యలో రాణించడంతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తుకు పునాది పడుతుందని, క్రమశిక్షణ, మంచి నడవడికతో జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు.మైనారిటీ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను గుర్తించి బహుమతులు అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షరీఫ్ అబ్దుల్లా యమాని, మహమ్మద్ అఖిల్, అష్టల్, డివిజన్ అధ్యక్షులు నిరుడు శ్రీరాములు తదితర నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో 'క్రీడా స్పోర్ట్స్ క్లబ్' ప్రారంభం

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి:

ణజజ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి,) అక్టోబర్ 11 న్యూస్ :

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'క్రీడా స్పోర్ట్స్ క్లబ్' ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (ణజజ) అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి క్లబ్‌ను ప్రారంభించారు.యువత, క్రీడాభిమానులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ క్లబ్‌లో అత్యుత్తమ టెన్నిస్ కోర్టు, బ్యాడ్మింటన్ కోర్టుతో పాటు ఆధునిక ఫిట్‌నెస్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ, శారీరక దృఢత్వం పెంపొందించుకోవడంలోనూ ముందుండాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దేహదారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. బడంగ్‌పేట్ ప్రాంతంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన స్పోర్ట్స్ క్లబ్ అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు.ఈ క్లబ్ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, మర్రి హనుమంత్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, రవి గౌడ్, బొల్లపల్లి కుమార్, సుర్ణగంటి విజయ్, సామ భాస్కర్ రెడ్డి, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జమలాపురం శ్రీవారికి సర్వాంగ అభిషేకాలు



మీడియా టుడే ఎర్రుపాలెం :

తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురంలో ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా శ్రీదేవి శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇట్టి ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం 5గంటలకు స్వామివారికి సర్వాంగాభిషేకము, నూతన వస్త్రాలంకరణ, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 5- 45 నిమిషములకు చిత్తా నక్షత్రం మకర లగ్నమందు శుభమంత్రోచారణలు, మంగళ వాయిద్యములు మరియు భక్తుల గోవింద నామస్మరణల మధ్యన తీర్థం బిందెతెచ్చుట యాగశాల ప్రవేశము నిర్వహించారు. సాయంత్రం 7లకు ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, మరియు దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు దంపతుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల విజయ్ దేవశర్మ, ప్రధాన అర్చకులుశ్రీనివాస్ శర్మ, అర్చకులు మరియు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా అమ్మవారలను ప్రత్యేక అలంకరణ

మొదటిరోజు అమ్మవారి అవతారం బాల త్రిపుర సుందరిదేవి అలంకరణ



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 11

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ విద్యాపురంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి ముగ్గురమ్మలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక అభిషేకం చేసి అనంతరం ఆలయ ఆవరణలో శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా ఆదివారం రోజు అమ్మవారి మొదటి రోజు అవతారమైన బాల త్రిపుర సుందరీదేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. బాల పూజ, భవాని మాలదారులకు భవానీ మాలాధారణ చేశారు. సాయంత్రం చతుహు షష్టి పూజ కార్యక్రమంలో జరుగినవని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ నవరాత్రోత్సవాల కార్యక్రమాలలో త్రిశక్తి ఆలయ నిర్వాహకులు భిన్నూరి గోపాలకృష్ణ, కమలాకర్ శర్మ, అనురాధమనోహరి, శ్రీనివాస్ గుప్త, ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ, ప్రమోద్ కుమార్, రాకేష్ శర్మ భక్తులు మహిళలు, పిల్లలు, భవానీ మాత మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు సమాజానికి మణిహారాలు

నవంబర్ 14న రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు కోసం దరఖాస్తుల ఆహ్వానం

వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ పట్టణంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా చిన్నారి బాలికలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నోరు తీపి చేయడం జరిగింది బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ బాలికలు ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నారి బాలికలకు అంతర్జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఆడపిల్లలు సమాజానికి మణిహారాలని పేర్కొన్నారు ఆడపిల్లలు పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు బాలల దినోత్సవం నవంబర్ 14 న రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడారంగము సాంస్కృతిక రంగము వివిధ రంగాలలో సర్టిఫికెట్లు వచ్చిన వారికి దరఖాస్తు లకు ఆహ్వానం పలుకుతున్నట్టు ఆయన తెలిపారు రాష్ట్ర స్థాయిలో బాలమిత్ర అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు ఆడపిల్లలు దేశాన్ని గర్వకారణం అని పేర్కొన్నారు బాలికలు రానున్న రోజుల్లో తల్లిదండ్రుల కలలు నిజం చేసేందుకు ఉన్నతమైన వ్యక్తులుగా తయారు కావాలని ఆయన ఆకాంక్షించారు బాల కార్మికుల నిర్మూలన కోసం రాష్ట్రవ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ గత రెండు దశాబ్దాలుగా బాలల హక్కుల కోసం నిరంతరంగా కృషి చేస్తున్నట్టు ఆయన అన్నారు బాలికను అభినందించారు చిన్నారి బాలికలు సెల్ ఫోన్లకు అలవాటు పడవద్దని పేర్కొన్నారు బాలికలు కృషి పట్టదలతో చదవాలని అన్నారు బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అని కార్యక్రమం శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బాలికల రక్షణ కోసం షీ టీం కళ్యాణ లక్ష్మి పథకాలు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు బాలికలు క్రీడారంగంలో సాంస్కృతిక రంగంలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు చిన్నారి బాలికలు పాల్గొన్నారులి

ఘనంగా దేవి శరన్నవరాత్రి వేడుకలు



జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే అక్టోబర్ 11:

మండల కేంద్రంలో నీ స్నేహ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం రోజు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరి గా భక్తులకు దర్శనం ఇచ్చారు. వేద పండితులు నాగ దక్షణ మూర్తి భవన్ దీక్ష మాలలు వేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భారీ సంఖ్యలో భక్తులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మానసిక చైతన్య రథసారథి పోగు అశోక్‌కు 'టీచర్ ఎక్సలెన్సీ అవార్డు'



జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే అక్టోబర్ 11:

"విద్య అంటే కేవలం పుస్తకాల జ్ఞానం మాత్రమే కాదు... ఒక వ్యక్తిత్వాన్ని మలచడం, ఒక జీవితానికి ధైర్యాన్ని నూరిపోయడం"అక్షరాల వెలుగులు పంచుతూ, మానసిక వికాసంతో విద్యార్థుల జీవితాల్లో నవ చైతన్యాన్ని నింపుతున్న ఉపాధ్యాయుడు, సైకాలజిస్ట్ పోగు అశోక్ ని ప్రతిష్టాత్మక "టీచర్ ఎక్సలెన్సీ అవార్డు" వరించింది. కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన పోగు అశోక్ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తు, ఆయన, సమాజానికి మరియు విద్యారంగానికి చేస్తున్న అసమాన కృషికి గాను శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఈ గౌరవాన్ని ప్రకటించింది .హైదరాబాదులోని స్టేట్ మ్యూజియం మహావీర్ ఆడిటోరియం ప్రాంగణంలో ఆదివారం రోజు వర్ణరంజితంగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధులు తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్-చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు.ఉపాధ్యాయుడిగా తరగతి గది సరిహద్దులను దాటి, ఒక బాధ్యతాయుతమైన సైకాలజిస్ట్‌గా వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గడప గడపకూ విద్యార్థుల వద్దకు వెళ్లారు పోగు అశోక్ పరీక్షల భయం, మానసిక ఒత్తిళ్లతో సతమతమయ్యే వేలాది మంది విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్, ప్రేరణాత్మక శిక్షణా తరగతులు నిర్వహిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.అంతేకాకుండా, సామాజిక చైతన్యం, విద్యా రంగానికి సంబంధించిన లోతైన విశ్లేషణలతో దినపత్రికలలో వారు రాస్తున్న వ్యాసాలు నిత్యం సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. ఒకవైపు ఉపాధ్యాయుడిగా, మరోవైపు మానసిక విశ్లేషకుడిగా, ఇంకోవైపు సమాజహిత వ్యాసకర్తగా త్రివేణి సంగమంలా సాగుతున్న వారి సేవలు విద్యా జగత్తుకు ఆదర్శంగా నిలిచాయి. ఈ సందర్భంగా అవార్డు పొందిన ఉపాధ్యాయుడు అశోకుని స్థానిక సర్పంచ్ పద్మశాలి సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, స్థానిక ఉపాధ్యాయులు అభినందించారు.

ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పున్న రామలింగం.



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 11:రామన్నపేట,ప్రతినిధి

అంకిత భావంతో దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నానని,పార్టీ కష్టకాలంలోనూ కాంగ్రెస్‌తోనే ఉంటూ,పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసిన నాకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పున్న రామలింగం కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఆదివారం మండలంలోని సిరిపురం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం లను కలిసి కోరానని ఆయన తెలిపారు.పార్టీ ఆశ యాల కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. సిరిపురం గ్రామ సర్పంచ్ గా, చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా, బ్యాంక్ డైరెక్టర్ గా,ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డ్ సభ్యుడిగా,చేనేత ఉద్యమ నాయకుడిగా భారత దేశ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా తెలంగాణ పద్మశాలి సంఘం నాయకుడిగా వివిధ హోదాలలో పనిచేశానని,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తూ బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కులు,రాజకీయ ప్రాతినిధ్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో విశేషంగా కృషి చేస్తున్న నాకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీలోనూ,చేనేత రంగంలోనూ వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లలో పద్మశాలీల నుంచి ఒకరిని శాసనమండలికి పంపిస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.అవకాశం కల్పించాలని కోరారు.

ఈ నెల13న జిల్లాలో పర్యటన

జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 11:

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఈ నెల 13వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్ లో ఎస్టీ వర్గాల నుండి వినతులకు స్వీకరించనున్నట్లు వెల్లడించారు.అనంతరం అన్ని శాఖల అధికారులతో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఇట్టి సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్రనివేదికలతో హాజరు కావాలని ఆయన సూచించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉద్యమకారులు ఓటు నమోదు చేసుకోవాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు : జోగు అంజన్న



మీడియా టుడే భువనగిరి అక్టోబర్ : 11

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో ఆదివారం రోజు తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న అధ్యక్షతన జరిగిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగు రెండు ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారుల గొంతు వినిపించుట గాను ఉద్యమ నేపథ్యమున్న నాయకుని ఎన్నుకొని ఉద్యమకారుల సమస్యలపై శాసనమండలిలో ప్రస్తావించుట గాను ఉద్యమకారుల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న కోరారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా డిగ్రీ అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల పురం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల నేపథ్యమున్న నాయకుడిని ఎమ్మెల్సీగా ఎన్నుకొని శాసనమండలిలో ఉద్యమకారుల గొంతు వినిపించడానికి ఉద్యమకారుల ఐక్యతను చాటడానికి తెలంగాణ ఉద్యమకారులకు కుటుంబాలలో డిగ్రీ ఉత్తీర్ణత ఉన్న ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకొని రాబోయే ఎన్నికల్లో ఉద్యమకారుల సత్తాను చాటుటకు తమ వంతు బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమం ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు బోళ్ల జగన్, వెంగళ భాస్కర్, రామచర్ల బాల నర్సయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధులు, జిల్లా అధికార ప్రతినిధి సోమారపు శంకర్, సీనియర్ ఉద్యమకారులు కొండూరు శ్రీరాములు, గణేష్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి: సిద్దిపేట సిపి రష్మి పెరుమాళ్, ఐపీఎస్



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

దసరా పండుగ సెలవుల నేపథ్యంలో ప్రజలు తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణమయ్యే సమయంలో ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, పండుగ సెలవులను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా---ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరి ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీ (పెట్రోలింగ్)ని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. గతంలో నేరాలు నమోదైన సున్నిత ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని వెల్లడించారు.ప్రజలకు ముఖ్యమైన సూచనలు: ప్రయాణానికి వెళ్లే ముందు ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలి. ఊరికి వెళ్తున్న విషయాన్ని నమ్మకమైన పొరుగువారికి మరియు అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలి. ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో సరిచూసుకోవాలి. లేని వారు వీలైతే ఏర్పాటు చేసుకోవాలి. ప్రయాణ వివరాలు, ఊరికి వెళ్తున్న విషయాలను సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా వెల్లడించవద్దు. ప్రయాణ సమయంలో వార్తాపత్రికలు, పాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయాలి. ఇంటి గుమ్మం ముందు పేపర్లు, పాల ప్యాకెట్లు పేరుకుపోతే ఇల్లు ఖాళీగా ఉందనే విషయం దొంగలకు సులభంగా అర్థమవుతుంది. కాలనీలు లేదా గ్రామాల్లో అపరిచిత వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 112 చేసి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి అని సూచించారు."ప్రజా భద్రతే మన అందరి ఉమ్మడి బాధ్యత -- ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజం సాధ్యం"పండుగ సెలవులను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ పోలీసు శాఖకు సహకరించాలని సిద్దిపేట సిపి రష్మి పెరుమాళ్, ఐపీఎస్ కోరారు.

బిఎల్ఏ లు రిజెక్ట్ అయినా అర్హులైన ఓటర్ల ఓట్లను సరిచేయాలి

-- మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్

జనగామ జిలాకొడకండ్ల మీడియా టుడే అక్టోబర్11:

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు అది వారం రోజు కొడకండ్ల మండలంలోని బి ఎల్ ఏ లకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఓటరుకు స్థానం కల్పించేలా బి ఎల్ ఏ లు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఏవైనా దరఖాస్తులు తిరస్కరణకు గురైనప్పటికీ, వాటికి గల కారణాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులైన ఓటర్ల వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడటం ప్రతి బి ఎల్ ఏ బాధ్యత అని అన్నారు. రానున్న రోజుల్లో మరింత సమర్థవంతంగా పనిచేస్తూ, ఓటర్ల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని బి ఎల్ ఏ లకు పిలుపునిచ్చారు.అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సురేష్ నాయక్ సూచించారు.



మొక్కజొన్న రవాణా, బార్ధన్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

ఎంసీపీఐయూ మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్

నర్సంపేట , అక్టోబర్ 11 మీడియా టుడే న్యూస్



మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన యాసంగి మొక్కజొన్నకు సంబంధించిన ట్రాన్స్‌పోర్ట్, బార్ధన్ ఖర్చులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఎంసీపీఐయూ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు.ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక సహకార సంఘాల సొసైటీల ద్వారా మార్క్‌ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి మొక్కజొన్నను కొనుగోలు చేశారని తెలిపారు. అయితే సకాలంలో ట్రాన్స్‌పోర్ట్, బార్ధన్ సౌకర్యాలు కల్పించకపోవడంతో రైతులే సొంత ఖర్చులతో వాటిని సమకూర్చుకున్నారని పేర్కొన్నారు.రైతులు ట్రాన్స్‌పోర్ట్, బార్ధన్ కోసం ఒక్కొక్కరు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు చేశారని, ఆ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. అయితే మొక్కజొన్న కొనుగోలు జరిగి సుమారు ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాకపోవడం విచారకరమన్నారు.ఆరుగాలం కష్టపడి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టే రైతుల పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. మొక్కజొన్న రవాణా, బార్ధన్ కోసం ఎంతమంది రైతులు సొంతంగా ఖర్చు చేశారో, వారి వివరాలు అధికారుల వద్ద స్పష్టంగా ఉన్నప్పటికీ చెల్లింపులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి రైతులు ఖర్చు చేసిన ట్రాన్స్‌పోర్ట్, బార్ధన్ డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జన్ను రమేష్ హెచ్చరించారు.

మన ఓటు - మన గొంతుక

రామన్నపేటలో టి యు ఎఫ్ ఆధ్వర్యంలో ప్రచారం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 11: రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట శాసనమండలిలో ఉద్యమ కారుల గొంతు వినిపించాలని, ఉద్యమ కారుల ప్రాతినిధ్యం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టి యు ఎఫ్) ఆధ్వర్యంలో "మన ఓటు - మన గొంతుక" కార్యక్రమం రామన్నపేటలో నిర్వహించారు. శాసన మండలిలో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమ కారుల త్యాగాలను గుర్తించి వారికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య,రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే చాంద్,మండల అధ్యక్షులు సోముల శంకర్,ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య,జిల్లా నాయకులు రెబ్బాసు రాములు,డాక్టర్ కొండ మల్లేశం గౌడ్ గడ్డం యాదగిరి,చోల్లేటి పాండురంగాచారి, మండల నాయకులు మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, మద్దే గల నరసింహ, కైరం కొండ సంతోష్,పెండం రవీందర్,స్మైలాబ్ బిక్షంతదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ఎస్ఐ. సిరిసిల్ల అశోక్

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 11



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తంగళ్లపల్లి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మండపాల నిర్వాహకులు పోలీసుల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దుర్గాదేవి విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపులు నిర్వహించదలచిన నిర్వాహకులు ముందుగా తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా సమాచారం అందించి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని స్పష్టం చేశారు.

నిర్వాహకులకు మార్గదర్శకాలు

రహదారులు, కాలిబాటలు, ప్రజలు మరియు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో మండపాలను ఏర్పాటు చేయరాదు.ప్రతి మండపం వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.విద్యుత్ కనెక్షన్ల కోసం సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల అనుమతి పొందాలి. షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.డీజేలు, అధిక శబ్దంతో కూడిన లౌడ్‌స్పీకర్ల వినియోగానికి అనుమతి లేదు. నిబంధనలకు అనుగుణంగా మాత్రమే శబ్ద పరికరాలను వినియోగించాలి. అని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు

కంచర్ల రామకృష్ణారెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 11:రామన్నపేట,ప్రతినిధి



ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనాటి తెలంగాణ ఉద్యమ పోరాటాలను కెసిఆర్ వారి పోరాటంతో రాష్ట్ర సాధనను నూతన జిల్లాల ఏర్పాటును గుర్తుచేసుకొని తెలంగాణ ఉద్యమకారుడు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సన్మానించడం జరిగింది.

ఇంద్రపాలనగరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

39 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయి.

పూర్వ విద్యార్థుల ఘన సమ్మేళనం,గురువులకు ఆత్మీయ సత్కారం..

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 11: రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986 - 87 బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు.సుమారు నాలుగు దశాబ్దాల క్రితం ఒకే బెంచీపై కూర్చుని చదువుకున్న సహచరులు..ఆదివారం మళ్లీ ఒకే వేదికపై కలుసుకొని భావోద్వేగానికి గురయ్యారు.వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సుదీర్ఘ విరామం తర్వాత ఒకరినొకరు కలుసుకొని తొలుత ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రస్తుత జీవన స్థితిగతులను, కష్టసుఖాలు,కుటుంబ విషయాలు,ఉద్యోగ, వ్యాపార విషయాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు.

నాటి గురువులకు ఆత్మీయ సత్కారం

40 సంవత్సరాల క్రితం తమకు అక్షరాలు నేర్పి, జీవితంలో ఉన్నత స్థాయికి చేర్చిన గురువులను మర్చిపోకుండా ఈ సందర్భంగా శాలువాతో పూలమాలలతో ఘనంగా ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. జ్ఞాపికలను అందజేసి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి,తోటి పూర్వ విద్యార్థుల సంక్షేమానికి చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించినట్లు,ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు తరచూ నిర్వహించుకోవాలని తీర్మానించినట్లు ఈ సందర్భంగా ఈ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు లింగస్వామి, మల్లం వెంకటేష్,జి నరేందర్,ఎస్ నాగభూషణాచారి,ఎస్ మల్లేష్,ఎస్ రమేష్, బి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి మండలం .టి.ఎస్.సి.పి.ఎస్. ఈ.యు ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే, అక్టోబర్ 11

బోయినపల్లి మండల కేంద్రంలో జిల్లా టి.ఎస్.సి.పి.ఎస్.ఈ.యు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రేగుల సంజీవ్ కుమార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి మండల టి.ఎస్.సి.పి.ఎస్. ఈ. యు ఎంప్లాయిస్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల.టి.ఎస్.సి.పి.ఎస్. ఈ.యు ఎంప్లాయిస్ అధ్యక్షునిగా వి రాఘవ, ప్రధాన కార్యదర్శిగా ఆర్.హరీష్, సంయుక్త కార్యదర్శిగా ఆర్.రమేష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీగా నసీర్, ఉపాధ్యక్షులుగా పరమేష్, లక్ష్మణ్, రాజ్యం, కోశాధికారిగా అశోక్, మహిళా అధ్యక్షురాలుగా ఉషాదేవి, అసోసియేట్ అధ్యక్షునిగా శ్రీకాంత్, గౌరవ సలహాదారుగా డాక్టర్ కార్తీక్, మరియు కార్యవర్గ సభ్యులు సాగర్ బాబు, జ్యోతి, లింగం, కిరణ్ కుమార్, ఉమా, రేణుక, రవళి మేఘమాల అనిల్ సంతోష్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్,జిల్లా మహిళా జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షుడు చాడ ప్రత్యూష రెడ్డి.ట్రెజరర్ సంపత్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

నాగారం శివారులో రెచ్చిపోతున్న దొంగలు

వరుస చోరీలతో పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు..

ఒకే షాప్‌లో రెండుసార్లు చోరీ.. రూ.6 లక్షల విలువైన సామగ్రి మాయం!



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:
నాగారం అక్టోబర్ 11

నగర శివారులో దొంగల హల్ చల్ చేస్తుండటంతో ప్రజలు వణికిపోతున్నారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారంలో వరుస చోరీల ఘటన కలకలం రేపుతోంది. ఒక కేసును ఛేదించకముందే.. మరో చోరీ ఘటనకు పాల్పడుతూ దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. నాగారం డివిజన్ మారుతీ నగర్‌లోని శ్రీ రామ ఎలక్ట్రికల్ పెయింట్, శానిటరీ షాప్ లో ఒకే వ్యక్తి ఒకే షాపును రెండుసార్లు లక్ష్యంగా చేసుకుని సుమారు రూ.6 లక్షల విలువైన సామగ్రిని అపహరించినట్లు షాపు యజమాని ప్రవీణ్ ఆరోపించాడు. బాధితుడి వివరాల ప్రకారం.. గత నెల 21న చోరీకి పాల్పడి రూ.1.50 లక్షల విలువైన సామగ్రి చోరీకి గురికాగా, ఆదివారం తెల్లవారు జామున షాప్ లో మరో రూ.4.50 లక్షల విలువైన సామగ్రి మాయమైనట్లు తెలిపారు. రెండు ఘటనల్లోనూ ఒకే వ్యక్తి ప్రమేయం ఉందని బాధితుడు పేర్కొన్నాడు. ఈ చోరీలకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీ, సీసీటీవీ ఫుటేజ్ అందుబాటులో ఉన్నాయని బాధితుడు చెబుతున్నారు. అయినప్పటికీ, నిందితుడిని గుర్తించి చోరీ సొత్తును స్వాధీనం చేసుకునే విషయంలో పురోగతి ఏమిటన్నది బాధితుడు ఆందోళనకు గురవుతున్నాడు.ఒకే షాప్‌లో రెండుసార్లు చోరీ.. రూ.6 లక్షల నష్టం! సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలను పరిశీలించి నిందితుడిని గుర్తించడంతో పాటు, చోరీకి గురైన సామగ్రిని రికవరీ చేసేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 11



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన శ్యామల ఎల్లయ్య చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు అతని కుటుంబాన్ని పరామర్శించి ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5,000/- రూపాయిలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

చిల్కానగర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

లైన్లను టవర్లపైకి మార్చే పనులతో అంతరాయం


పలు కాలనీల్లో వేర్వేరు సమయాల్లో విద్యుత్ కట్. -. సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి

మీడియా టుడే, చిల్కానగర్, అక్టోబర్ 12: విద్యుత్ లైన్లను టవర్లపైకి మార్చే పనుల నేపథ్యంలో సోమవారం చిల్కానగర్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చిల్కానగర్ ఆపరేషన్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.సూర్య హిల్స్ ఫీడర్ పరిధిలో: ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సూర్య హిల్స్, ఈదయ్య నగర్, న్యూ హేమా నగర్, హేమా నగర్, రాజశేఖర్ కాలనీ, నలంద స్కూల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.బాలాజీ హిల్స్ ఫీడర్ పరిధిలో: మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు నార్త్ బాలాజీ హిల్స్, రాజశేఖర్ కాలనీ, బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్, పద్మావతి కాలనీ, మెక్‌డోవెల్ కాలనీ, న్యూ రామ్‌నగర్, కుమ్మరికుంట, ఆదర్శ్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.విద్యుత్ వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకొని, పనులు సజావుగా జరిగేందుకు సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి కోరారు. విద్యుత్ అంతరాయంతో కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నట్లు తెలిపారు.

కామోల్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

భైంసా అక్టోబర్ 11 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

మండలంలోని కామోల్ గ్రామంలో బతుకమ్మ సంబరాలను గ్రామస్తులు ఎంతో ఘనంగా, ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. ఆటపాటలతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది. అనంతరం గ్రామంలోని పెద్ద చెరువులో బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. మహిళలు, గ్రామస్తులు కలిసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



బాధవత్ రాహుల్ కుటుంబానికి రూ.13 లక్షల పరిహారం త్వరగా అందించాలి

వ్యాన్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌తో పాటు మరో కుమారుడికి ఉచిత విద్య కల్పించాలి

గోర్ శిక్వాడీ, గోర్ సేన సభ్యుల డిమాండ్.



నర్సంపేట అక్టోబర్11 (మీడియా న్యూస్ ప్రతినిధి):

నెక్కొండ మండలం బుధవారం రోజున జరిగిన పిట్టకాయలబోడు తండాలో విద్యోదయ స్కూల్ వ్యాన్ ఢీకొనడంతో మృతి చెందిన మూడేళ్ల బాలుడు బాధవత్ రాహుల్ కుటుంబాన్ని గోర్ శిక్వాడీ, గోర్ సేన సభ్యులు పరామర్శించారు. బాలుడి మృతితో తల్లిదండ్రులు బాధవత్ రమేష్, అఖిల తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. కన్నబిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.యాజమాన్యం ఒప్పుకున్నా విధంగా రూ. 13 లక్షల పరిహారం వెంటనే అందించాలిబాలుడు రాహుల్ మృతి చెందిన ఘటనలో బాధిత కుటుంబానికి యాజమాన్యం చెప్పిన విధంగా రూ.13 లక్షల పరిహారం దీనితో పాటు ప్రమాదానికి గురైన వ్యాన్‌కు సంబంధించిన ఇన్సూరెన్స్ క్లెయిమ్ ద్వారా రావాల్సిన పరిహారాన్ని త్వరితగతిన అందేలా అందించాలని గోర్ శిక్వాడీ, గోర్ సేన సభ్యులు డిమాండ్ చేశారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మరో కుమారుడికి ఉచిత విద్య కల్పించాలిబాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు విద్యోదయ స్కూల్ యాజమాన్యం ముందుకు రావాలని, తల్లిదండ్రులు బాధవత్ రమేష్, అఖిల కుటుంబంలోని మరో కుమారుడికి ఉచిత కార్పొరేట్ విద్య అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. చిన్నారుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోర్ గావణ్య బోడ కిషన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకన్న రాథోడ్, మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. బాధవత్ రాహుల్ కుటుంబానికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం స్పందించాలని వారు కోరారు.

దళితులకు జరిగిన అవమానాన్ని ఖండించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం అమ్మనబోలు గ్రామంలో శనివారం రోజు ఎంగిలిపూల బతుకమ్మ పండుగలో దళితులకు జరిగిన అవమానాన్ని ఖండిస్తూ వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఏసీపీ ద్వారా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇటిక దేవేందర్ మాదిగ, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ, మోటకొండూరు మండలం ఇన్చార్జి ఆడెపు శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొంపెల్లి పరశురాం మాదిగ,ఎంఎస్పీ మాజీ జిల్లా కార్యదర్శి గోసంగి పరమేష్ మాదిగ, ఆలేరు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కందుల నర్సింగరావు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణ.



ఆంధ్రప్రదేశ్. కర్ణాటక రాస్ట్రా ల స్థాయిలో నిర్వహించిన గణిత విజ్ఞాన మేళలో ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల.విద్యార్థి ప్రతిభచాటాడు.తొమ్మిదో తరగతి చదువుతున్నా ఓంకార్ నూతన ఆవిష్కరణ అనే అంశం పైన రూపొందించిన రోబోను ప్రదర్శించి ప్రథమ బహుమతి సాధించాడు.ఓంకార్ రూపొందిన రోబోను న్యాయనిర్నెతాలను ఆకట్టు కున్నాయి.భరంపూర్ కు చెందిన 1999 బ్యాచ్ విద్యార్థులు సన్మానించారు. ఇందులో నగేష్ టీచర్. సాగర్ హరికేతన్ రిమ్స్. నారాయణ్. మోహన్ రాములు. ప్రవీణ్,స్వామి. వినోద్. విట్టల్,మొకిమ్ పాల్గొన్నారు.

పాములపర్తిలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

-పూజలో పాల్గొన్న బేతి కొండల్ రెడ్డి రవళి దంపతులు



మర్కుక్,అక్టోబర్ 11మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా మొదలయ్యాయి.మొదటి రోజు బేతి కొండల్ రెడ్డి రవళి దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని పురోహితులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.శరావళి మాత ఉత్సవ సేవ సమితి ఆధ్వర్యంలో గత 11సంవత్సరముల నుండి దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ప్రతి సంవత్సరం 30మంది అమ్మవారి దీక్ష తీసుకోవడం జరుగుతుందని,ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అమ్మవారి టోకెన్ చీర 101రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని,అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని శరావళి మాత ఉత్సవ సేవా సమితి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు,శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తూలేకలాన్‌లో వైభవంగా దుర్గామాత పూజలు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11(మీడియా టుడే):



మండల పరిధిలోని తూలేకలాన్ గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా దుర్గామాత పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో గ్రామ సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి పాల్గొని పూజించారు.ఈ సందర్భంగా అమ్మవారికి పూలమాల సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనగా, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 11

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన శ్యామల ఎల్లయ్య చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు అతని కుటుంబాన్ని పరామర్శించి ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5,000/- రూపాయిలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

భైంసాలో బుద్ధ వందనలు బౌద్ధులకు వాగ్మారే అనిల్ అన్నదానం

భైంసా అక్టోబర్ 11 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



పట్టణంలోని బుద్ధ విహార్‌లో విహార్ టీం ఆధ్వర్యంలో ఆదివారం బుద్ధ వందన కార్యక్రమాన్ని బౌద్ధ సంప్రదాయాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భైంసా పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన బౌద్ధ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బుద్ధునికి వందనాలు సమర్పించారు. బుద్ధుని బోధనలను స్మరించుకుంటూ, శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ఆచరించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బుద్ధ విహార్‌కు విచ్చేసిన బౌద్ధ ప్రజలకు భైంసా పట్టణంలోని పూలే నగర్‌కు చెందిన వాగ్మారే అనిల్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానంలో పలువురు పాల్గొన్నారు. బుద్ధ వందన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

24 గంటల కరెంట్ హామీ ఏమైంది?

రైతులకు నాణ్యమైన విద్యుత్ ఎక్కడ

రేపు కౌడిపల్లిలో రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ధర్నా

ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి

మీడియా టుడే. అక్టోబర్ 11 మెదక్ జిల్లా



కౌడిపల్లి: మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై నాయకులు చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ప్రస్తుతం రైతులకు కేవలం ఆరు గంటల విద్యుత్ మాత్రమే అందుతోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. దీనికి తోడు ఎల్సీ పేరుతో మరో గంట విద్యుత్ కోత విధిస్తున్నారని, లో వోల్టేజీ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.పెట్టుబడులు పెట్టిన రైతులకు నష్టాలుపంటల సాగు కోసం రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టారని, సరైన సమయంలో విద్యుత్ అందకపోవడం, లో వోల్టేజీ కారణంగా మోటార్లు సక్రమంగా పనిచేయకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.రేపు కౌడిపల్లిలో ధర్నారైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు నిరసనగా, రైతులకు మద్దతుగా 2026 అక్టోబర్ 12, సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొంటారని ఆయన వెల్లడించారు.ఈ ధర్నా కార్యక్రమానికి రైతులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సారా రామా గౌడ్ కోరారు.ఈ సమావేశంలోపాల్గొన్న నాయకులు మహిపాల్ రెడ్డి, సర్పంచులు కుమార్, కుందలి శేఖర్, శివానందరెడ్డి, బాలకృష్ణ, గణేష్‌తో పాటు నాయకులు పోలా నవీన్ కుమార్, సందీప్, పురుషోత్తం, రవి సాగర్, యాదుల్లా, సంజీవ్, శ్రీనివాస్, రాజిరెడ్డి, మూర్షత్, సత్యం, అశోక్ గౌడ్, సంతోష్ గౌడ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ చోరీ అంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం మానుకోవాలి

రాజ్యాంగబద్ధ సంస్థలపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలి:

బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్

ఇల్లంతకుంట మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 11



ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సార్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రజల ముందు ఉంచాలని బీజేపీ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజు ఇల్లంతకుంట లో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని అన్నారు. భారత ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యానికి వెన్నెముక లాంటిదని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరుకు ఓటు వేసే అవకాశం కల్పించడం, ఓటర్ జాబితాలోని తప్పులను సరిదిద్దడం ఎన్నికల ప్రక్రియలో కీలకమైన అంశాలని తెలిపారు.సర్ ప్రక్రియ ఓటర్ జాబితాలను మరింత పారదర్శకంగా, ప్రక్షాళన చేసే దిశగా చేపట్టే చర్య అని వారు పేర్కొన్నారు. ఈ ప్రక్రియపై సుప్రీంకోర్టు 2026 మే 27న ఇచ్చిన తీర్పు వివరాలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ నాయకులు చేసే ఆరోపణలకు నిర్దిష్టమైన ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అమలు చేస్తున్న సంస్కరణలను, కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ తగ్గుతున్న ప్రజాదరణను తట్టుకోలేక రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు రాజ్యాంగ బద్ధమైన సంస్థలపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.పచ్చకామెర్లు వచ్చిన వారికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు, గతంలో ఓటర్ జాబితాల అక్రమాలపై ఆరోపణలు ఎదుర్కొన్న కాంగ్రెస్ పార్టీ, నేడు ఇతరులపై ఓట్ చోరీ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉంది" అని ఘాటుగా విమర్శించారు. ప్రజల్లో అపోహలు సృష్టించడం మానుకొని, ఆధారాలతో తమ ఆరోపణలను నిరూపించాలని హితవు పలికారు. రాజ్యాంగం గురించి పదేపదే మాట్లాడే రాహుల్ గాంధీ, రాజ్యాంగ బద్ధమైన ఎన్నికల సంఘం పనితీరుపై ఆరోపణలు చేసే ముందు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను గౌరవించాలని, ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కారం కోరాలని పేర్కొన్నారు.కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ వ్యవస్థలకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 282 స్థానాలు, 2019 ఎన్నికల్లో 303 స్థానాలు గెలుచుకోగా, జ్ఞానేశ్ కుమార్ సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ గా నియమితులైన తర్వాత 2024 లోక్ సభ ఎన్నికల్లో 240 స్థానాలకు గెలుచుకుందని గుర్తుచేశారు. 2024లో బీజేపీకి సొంతంగా మెజారిటీ రాకపోయినా, ప్రజాతీర్పును గౌరవిస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజల తీర్పే అంతిమమని, ఎన్నికల సంఘం నియామకాలపై ఆరోపణలు చేయడం ద్వారా ప్రజల తీర్పును ప్రశ్నించడం సరికాదని అన్నారు.బీజేపీపై ఓట్ చోరీ ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, జమ్మూకాశ్మీర్, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలను ప్రజల తీర్పుగా అంగీకరించరా అని ప్రశ్నించారు. బీజేపీకి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం, ఇతర సందర్భాల్లో ఓట్ చోరీ అంటూ మాట్లాడటం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాడాలని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకొని రాజ్యాంగబద్ధంగా అధికారంలోకి రావాలే తప్ప, నిరసనల పేరుతో అశాంతి సృష్టించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం కల్పించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని, కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగబద్ధ సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు చేయకూడదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, నాగ సముద్రాల సంతోష్, అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్, మండల ఉపాధ్యక్షులు చింతలపల్లి తిరుపతిరెడ్డి మండల కార్యదర్శి లొంకోజు చంద్రం, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి మండల కోశాధికారి పిల్లి గోపాల్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కొమ్ము హరికృష్ణ మండల కార్యవర్గ సభ్యులు పయ్యావుల బాలయ్య,గూడెల్లి భాస్కర్, చదవాల శ్రీధర్ ,గడ్డం కొండల్ రెడ్డి, పలుమారి రవి, చిట్యాల శ్రీనివాస్ సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్, గజగోని శంకర్రావు , సదువాల రవి పొన్నం కృష్ణ, చొప్పరి వంశీ పాటు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



కూకట్పల్లి,అక్టోబర్ 11,(మీడియా టుడే ప్రతినిధి)
మూసాపేట్ లోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఈరోజు వన బాలాదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూసాపేట్ మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ రామారం గౌడ్ ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ ఫౌండర్ చైర్మన్ సప్పిడి శ్రీనివాసరావు ముఖ్య అతిథులను దుశ్శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, మూసాపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూము సంతోష్, బీజేపీ నాయకులు తూము శైలేష్, నోముల వెంకటేష్, వెంకుల్ గౌడ్, మద్దికుంట బాలరాజుతో పాటు స్థానిక మహిళలు, బస్తీ పెద్దలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తాం





యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 11:రామన్నపేట,ప్రతినిధి
ఆదివారం రోజున రాష్ట్ర కన్వీనర్ శ్రీ అందే శ్రీనివాస్ జి ఆదేశానుసారం నల్లగొండలో బిజెపి లేబర్ సెల్ (కార్మిక విభాగం) జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్దు కో కన్వీనర్ అనుమోజు రామాచారి లు రామన్నపేట పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కూనూరు సుధాకర్ గౌడ్ ను లేబర్ సెల్ (కార్మిక విభాగం) మండల కన్వీనర్ గా మరియు దుబ్బాక గ్రామానికి చెందిన కాండూరి నరేష్ ను లేబర్ సెల్ (కార్మిక విభాగం) మండల కో కన్వీనర్ గా నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వారి సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.వారి నియామకానికి సహకరించిన రాష్ట్ర కన్వీనర్ అందే శ్రీనివాస్ జి మరియు జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్దు జిల్లా కన్వీనర్ అనుమోజు రామాచారి లకు కృతజ్ఞతలు తెలిపారు.

విశ్రాంత ఉపాధ్యాయులు అప్పం సోమ రాజులు మృతి చాలా బాధాకరం

ఎస్.కె చాంద్తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీసీల అధ్యక్షులు

టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 11:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు వార్త రిపోర్టర్ చెన్నకేశవులు తండ్రి సోమరాజు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ సోమరాజులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.ఈ కార్యక్రమంలో కందుల నరసింహ,టి.ప్రసాద్ అరిగే బాలయ్య పాల్గొన్నారు.

అశ్వరావుపల్లి ప్రాజెక్టు కాల్వలో నీటి ప్రవాహం పెంచాలి

టంగుటూరు, గోలనుకొండ గ్రామాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సూచన

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:



అశ్వారావుపల్లి ప్రాజెక్టు నుంచి ఆలేరు మీదుగా టంగుటూరు, గోలనుకొండ గ్రామాలకు వెళ్లే కాల్వను గోలనుకొండ వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు.ఈ సందర్భంగా నీటి ప్రవాహాన్ని పెంచాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంబంధిత అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాల్వ ద్వారా ఆయా గ్రామాలకు తగినంత నీరు అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సాగునీటి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా కాల్వలో నీటి ప్రవాహాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. టంగుటూరు, గోలనుకొండ గ్రామాల రైతులకు సాగునీరు అందేలా నీటి విడుదలను పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని బీర్ల అయిలయ్య కోరారు.


తాగునీరు వృధా... పట్టని వ్యధ



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 11:
రాయికల్ పట్టణంలోని 10వ వార్డులో తాగునీరు వృధాగా పోతున్న పట్టించుకునే వారు కరువైన్నారు. కొన్ని నెలల క్రితం తాగునీరు కోసం కొత్త పైపు లైను వేశారు. అప్పటి నుండి నీరు వృధాగా పోతోంది...ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగు నీటికి ఇబ్బందులు పడకుండా పాలకవర్గం పైపులైన్.. కుళాయి లీకుపై దృష్టి పెట్టి నీరు వృధా పోకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

కలశ స్థాపనతో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

సూర్యాపేట, అక్టోబర్ 11. మీడియా టుడే :



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో కలశ స్థాపనతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ శ్రీ సత్యసాంబశివుడు, శ్రీ సంతోషిమాత, శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ సంతాన నాగదేవత శ్రీ మానసా దేవి అమ్మవారి మూలమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తెనాలికి చెందిన అన్నలూరు శ్రీహరిబాబు శిష్య బృందం ఆధ్వర్యంలో సంతోషిమాతను శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రణవ పతాకావిష్కరణ,కలశ స్థాపన, మండప ఆరాధన, గణపతి పూజ, కంకనధారణ, దీక్షా వస్త్రధారణ , శ్రీ చక్ర కుంకుమార్చన పూజలు నిర్వహించారు. చండీ హోమం, రుద్ర హోమం, లలిత హోమం తో పాటు సామూహికంగా సౌందర్యలహరి, శివానంద లహరి పారాయణం నిర్వహించారు. బ్రాహ్మణ ముత్తయిదువుకు సుహాసిని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు, కోశాధికారి కొత్త మల్లికార్జున్, కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు, సహాయ కార్యదర్శి దేవరశెట్టి సోమయ్య, ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు, బ్రాహ్మండ్లపల్లి నాగమణి, బోనగిరి నాగలక్ష్మి, తల్లాడ రమాదేవి, కంచర్ల లీల, కొల్లూరు రత్నమాల, ఓరుగంటి కనకరత్నం భక్తులు బెల్లికిరే సంజయ్, బెజ్జాల అరవిందు ప్రసాద్, అర్చకులు అశోక్ మిశ్రా, రాఘవ చార్యులు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఒమాన్‌లో ఓపెన్ యూనివర్సిటీ ఆన్‌లైన్ విద్యపై అవగాహన



జగిత్యాల-మీడియా టుడే-అక్టోబర్ 11:
గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు వారికి ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రారంభించిన ఆన్‌లైన్ విద్యా కార్యక్రమాలపై సామాజిక కార్యకర్త బొక్కెన గంగస్వామి అధ్యక్షతన ఒమన్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంగస్వామి....గల్ఫ్‌లోని తెలుగు వారికి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించిన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా. ఎల్. విజయకృష్ణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సౌదీ అరేబియా నుంచి సమన్వయం చేసిన సమాజ సేవకులు శ్రీనివాస్ మచ్చ, మహేష్ కేపీ, మన గల్ఫ్ ఛానల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వేణు పెరుమాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గోల్డెన్ ఫ్యూరిటీ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి షేక్ మదర్ మాట్లాడుతూ తన కంపెనీలో పనిచేస్తూ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ఉద్యోగులకు మొదటి సంవత్సరం ఫీజును తానే చెల్లిస్తానని, పరీక్షల సమయంలో వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేస్తానని ప్రకటించారు. సామాజిక కార్యకర్తలు దీపక్, రామకృష్ణ కూడా ఒక్కొక్క విద్యార్థికి మొదటి సంవత్సరం ఫీజును చెల్లించేందుకు ముందుకొచ్చారు. ఇతర అతిథులు సైతం తమకు తెలిసినవారికి, మిత్రులకు, బంధువులకు మరియు ఇతర గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న తెలుగు వారికి డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందిస్తున్న కోర్సులపై విస్తృతంగా ప్రచారం చేస్తామని, మరిన్ని అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు విధానం మరియు చివరి తేదీ వివరాలను యూనివర్సిటీ వెబ్ సైట్ : ఎఒఔశీబ.ఖఎ.అఅ లో పొందొచ్చని లేదా 040-23680333/555/o91 90320 76267/o966 54 150 7276/o968 9345 8337 లో సంప్రదించాలని...ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు చిట్టుమల దీపక్, మైదమ్ రామకృష్ణ, బానోత్ రవి, గుర్రపు మహేందర్, అజిగి శేఖర్, ముంజ మహేష్, షేక్ ఫరూక్, మొహమ్మద్ జమీల్, మొహమ్మద్ సద్దాం, హెచ్ గంగాధర్, మొహమ్మద్ సాజిత్, గూడపాటి మనోజ్ కుమార్, మైదమ్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మండపాలలో కొలువుదీరిన దుర్గమ్మలు....



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 11:
రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఆదివారం మండపాలలో దుర్గమ్మలు కొలువుదీరారు. పట్టణంలోని శ్రీ నవదుర్గ, విశ్వపాలిని, సంఘమిత్ర శివాజీ రెడ్డి, చండీ పరిపరివార్, శ్రీ భవాని, చక్రవాసిని, శ్రీ లలితాంబిక శక్తిపీఠం ఆధ్వర్యంలో... మండలంలోని భూపతిపూర్ లో దుర్గా సేవా సమితి, మైతాపూర్ గన్నే గుట్టపై ప్రత్యేకంగా అలంకరించిన మండపాలలో అమ్మవారు పూజలందుకున్నారు. పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం నుండి పురవీధుల





గుండా ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలలో, తమ్మడి సోన్నాయి... డిజే పాటలతో, మంగళహారతుల మధ్య అమ్మ వారిని శోభాయాత్రగా తీసుకెళ్లి మండపాలలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, దీక్ష పరులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పం సోమరాజులు అనారోగ్యంతో మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, అక్టోబర్ 11: రామన్నపేట,ప్రతినిధి
వార్త విలేఖరి అప్పం చెన్నకేస్ తండ్రి అప్పం సోమరాజు లు విశ్రాంతి ఉపాధ్యాయులు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన మృతి చెందినారు. మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, ఉప సర్పంచ్ మోటే రమేష్,కాంగ్రెస్ నాయకులు సాల్వేర్ అశోక్,గు త్త నర్సిరెడ్డి, బొడ్డు సాలయ్య, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్,జెల్లా వెంకటేశం,మొహమ్మద్ అక్రమ్,కోట సుధాకర్, లెంకల ప్రవీణ్,కొమ్ము శేఖర్,బండ లింగస్వామి, నకరికంటి సుదర్శన్, మినుముల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి/శాయంపేట మీడియా టుడే
అక్టోబర్ 11



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు,ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.గ్రామాల్లో బతుకమ్మ విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించడం మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగమని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న పండుగల విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామాల్లో ప్రజలందరూ కలిసిమెలిసి, సుఖసంతోషాలతో ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను ఐకమత్యంతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో శాసనసభ్యులు వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రజక సంఘం అధ్యక్షునిగా రాచకొండ శ్రీనివాస్




ఇల్లంతకుంట మండల రిపోర్టర్ :
మీడియా టుడే , అక్టోబర్ 11 :
ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామ రజక సంఘం అధ్యక్షునిగా రాచకొండ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రేపాక గ్రామ రజకులు ఆదివారం సమావేశమై గ్రామ రజక సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు . ఉపాధ్యక్షునిగా అనంతగిరి లక్ష్మిరాజం, ప్రధానకార్యదర్శి గా తడ్కపెల్లి పోచయ్య, కోశాధికారిగా రాచకొండ రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన రజక సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రజకుల ఐక్యతకు పాటుపడతానని, సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామా రజకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ పట్టణంలోని చెప్పుల గోదాంలో భారీ అగ్నిప్రమాదం

:ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 11 (మీడియా టుడే):



మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురం ప్రాంతంలో ఉన్న చెప్పుల గోదాంలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసు అధికారులతో కలిసి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ఎమ్మెల్యే తగిన చర్యలు చేపట్టారు. మంటలను త్వరగా అదుపు చేసేందుకు మిర్యాలగూడ మున్సిపాలిటీ నుండి ప్రత్యేక ట్యాంకర్లను తెప్పించి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే అంశం కాగా, గోదాంలో భారీగా ఆస్తినష్టం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, మంటలను అదుపులోకి తీసుకురావడానికి కృషి చేసిన అగ్నిమాపక సిబ్బంది, పోలీసు అధికారులు, మున్సిపల్ సిబ్బంది సేవలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. బాధితులకు జరిగిన ఆస్తి నష్టంపై సంబంధిత అధికారులు వివరాలు సేకరించి, తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.

భారతదేశంలో 13 కోట్ల ప్రజల ఓట్లను తొలగించిన కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే తొలగించాలి

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ అక్రమ అరెస్టును ఖండించండి

సిపిఎం పార్టీ మోటకొండూరు మండల కమిటీ డిమాండ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:



ఢిల్లీలో భారత దేశవ్యాప్తంగా తొలగించిన 13 కోట్ల ఓట్లను తిరిగి చేర్చాలని కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం రోజున సిపిఎం పార్టీ మోటకొండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీని మరియు పార్టీ జాతీయ నాయకత్వాన్ని అక్రమ అరెస్టు చేసినందుకు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను పెద్ద ఎత్త.. ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేయడానికి ఇతర ఎన్నికల సంస్కరణలకు దారి తీసిన ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలోని వివిధ ప్రాంతాలలో పార్టీ నాయకత్వంలో ప్రజలు నిరసన చేపట్టారని దీనికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వర్చువల్ కర్ఫ్యూ విధించడం మెట్రో స్టేషన్లను మూసివేయడం ఇతర రవాణా మార్గాలను నిలిపివేయడం అణచివేత చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన చర్యలని వారు విమర్శించారు ఇప్పటికైనా అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని తొలగించిన 13 కోట్ల ఓట్లను తిరిగి చేర్చాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాతంత్ర శక్తులు ప్రజాస్వామ్యం పరిరక్షణ నిరంతరం పేద ప్రజల పక్షాన ప్రజాస్వామ్యంకు హక్కుల కోసం పోరాటం నిర్వహించే సిపిఎం పార్టీ నాయకులను అక్రమ అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు సిహెచ్ రోమన్,బండెల పోచయ్య,గోసంగి పరమేశ్వర్,చెరుకు అనిల్, దూడల శ్రీనివాస్,వడ్డేబోయిన అచ్చయ్య, వంగపల్లి సాయిలు, మైసయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తల చేరిక

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తుర్కపల్లి మండలానికి చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు మాజీ డీసీసీబీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలోని పార్టీ కార్యాలయంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు కనిపిస్తోందని, అందుకే కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంతో ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు, రాజకీయ చేరికలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

భూ సమస్యలపై ఈనెల 14న భువనగిరి " రౌండ్ టేబుల్ సమావేశం" ను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ

ఆలేరు ఆర్సీ,
అక్టోబరు11/మీడియా టుడే:



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 22-ూ పేరుతో బ్లాక్ లిస్టులో పెట్టిన భూములను వెంటనే బహిర్గతం చేయాలని, భూ సమస్యలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న (బుధవారం) ఉదయం 11 గంటలకు సుందరయ్య భవన్ భువనగిరిలో నిర్వహిస్తున్న " రౌండ్ టేబుల్ సమావేశం " ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్ పేరుతో గతంలో పేదలకు పంచిన భూములను తిరిగి వెనక్కి తీసుకోవాలనే ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర భూ సర్వే చేపట్టి, మిగులు భూములను గుర్తించి అర్హులైన పేదలందరికీ పంచాలని ఆయన కోరారు.పేదల భూ హక్కుల రక్షణ కోసం, భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రజాస్వామికవాదులు, రైతు, కార్మిక సంఘాల నాయకులు, మేధావులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ విలువైన సలహాలు, సూచనలు అందించి సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సీనియర్ జర్నలిస్టుకు సన్మానం

సన్మానిస్తున్న ప్రభుత్వ మాజీ విప్ సునీత మహేందర్ రెడ్డి,

భువనగిరి మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి



ఆలేరు ఆర్సీ,అక్టోబరు 11/మీడియా టుడే: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో 33 జిల్లాలతో పాటు, నూతన మండలాలను, రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధన తో పాటు, కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రత్యేక కథనాలను అందించి ప్రజలను చైతన్యపరిచిన సీనియర్ జర్నలిస్ట్ ఎలిమినేటి నగేష్ ను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డితో పాటు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి,ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మండల సెక్రెటరీ జనరల్ మామిడి శ్రీనివాస్ రెడ్డి, గుండాల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్, బిజ్జాల సోమరాజు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో నిర్మాణం అవుతున్న తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులున్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు దోనగిరి వేణు

కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,

రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 11/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి ధోనగిరి వేణు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజేత స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 11/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జమిలాపేట గ్రామంలోని విజేత స్కూల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల కరస్పాండెంట్ నెల్లూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టతను చాటుతూ, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని విద్యార్థులకు తెలియజేసేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ నెల్లూరు వసంత, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కనుకుంట్ల దేవయ్యను పరామర్శించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం మధిర సిద్దపురం గ్రామాలో విజయ డైరీ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న కానుకుంట్ల దేవయ్య ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం సమీపంలో ఇటీవల బండిపై నుండి కిందపడి కాలు విరిగి హైదరాబాదులోని పవన్ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దేవయ్యను బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించి పవన్ సాయి హాస్పిటల్ డైరెక్టర్ ఏలేటి శ్రీనివాస్ తో మాట్లాడి దేవయ్యకు మంచి చికిత్స అందించి సాయ పడమని చెప్పారు. వారి వెంట అలెగ్జాండర్,సురేష్ ,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

జల సంక్షోభం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:

దక్షిణాఫ్రికా రాజధాని కేప్ టౌన్ ప్రపంచంలోనే మొదటి నీటి రహిత నగరంగా ప్రకటించబడింది. (బెంగళూరు తదుపరిది అనిపిస్తుంది) అక్కడ స్నానం చేయడం నిషిద్ధం. 10 లక్షల మందికి కనెక్షన్లు నిలిపివేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.భారతదేశంలో పెట్రోల్ పంపులకు వెళ్లి పెట్రోల్ కొనుగోలు చేసే విధంగా, కేప్ టౌన్‌లో నీటి ట్యాంకర్లు ఉంటాయి, ఇక్కడ 25 లీటర్ల నీరు అందుబాటులో ఉంటుంది, ఎక్కువ నీరు లేదా దోచుకునే నీటిని అడిగే వారితో వ్యవహరించడానికి పోలీసులు మరియు సైన్యం సిబ్బందిని నియమించారు, ప్రపంచంలోని ఈ విచారకరమైన ప్రయాణం చివరికి ఎవరికైనా వస్తుంది, కాబట్టి నీటిని పొదుపుగా వాడండి.నీటిని వృథా చేయడం ఆపండి లాతూర్ (మహారాష్ట్ర)కి రైలు ద్వారా నీటిని పంపడం కూడా మనం చూశాం. ప్రపంచంలోని నీటిలో కేవలం 2.7% మాత్రమే తాగదగినది.గ్రూప్ సభ్యులకు విజ్ఞప్తి !! సమీపంలోని అన్ని డ్యామ్‌లలో నీటిమట్టం తగ్గుముఖం పట్టడంతో భూగర్భ జలాలు మరింత లోతుకు చేరుకున్నాయి. బాధ్యతాయుతమైన పౌరుడిగా నీటి వృథాను అరికట్టడం ద్వారా నీటిని ఆదా చేస్తాం. మీరు దీన్ని సులభంగా చేయవచ్చు.:- 1. రోజూ కారు/బైక్‌ని కడగకండి. 2. ప్రాంగణం / మెట్లు / నేల కడగడం మానుకోండి లేదా వాషింగ్‌లో కనీసం నీటిని వాడండి. 3.కుళాయిని నిరంతరం ఆన్ చేయవద్దు. 4. అనేక ఇతర మంచి చర్యలు చేయడం ద్వారా నీటిని ఆదా చేయండి. 5. ఇంట్లో కారుతున్న కుళాయిని సరి చేయండి. 6. చెట్టు కుండలో కనీస నీటిని ఉంచండి. 7. రోడ్డుపై నీళ్లు చల్లవద్దు. కలిసికట్టుగా ఈ సంక్షోభాన్ని ఎదుర్కొందాం.నీటి సమస్యకు కారణం మనమే: 1 చెరువులను పూడ్చి యిళ్ళనిర్మాణం2,అడవులను నరకడం 3,నీటిని వృధాచేయడం 4,పృకృతి ని బాధపెట్టడం యికనైనా మారదాం ప్రతి వ్యక్తి 1 మొక్క నాటుదాం ప్రకృతిని కాపాడుకుందాంజల వనరులను కాపాడుకుందాం.

రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికైన ఎన్వైఎం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజుకి సన్మానం

సన్మానించిన ఎన్వైఎం కమిటీ అధ్యక్షకార్యదర్శులు

దొంతరబోయిన మురళీకృష్ణ, యాస మహేందర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు మండల కేంద్రంలో నేతాజీ యువజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు ఇటీవల జరిగిన రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో జిల్లా డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా వారికి నేతాజీ యువజన మండలి ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ప్రతికంఠం శంతన్ రాజ్ మరియు సభ్యులు గట్టు విశాల్,యాస సుభాష్ రెడ్డి, కోల అఖిల్,గుండె గాని వినయ్, మాద నరేష్,కందడి మధు రెడ్డి,కట్టెకోల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలి అక్రమ అరెస్టులు ఖండించండి సిపిఎం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:



ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఓటు హక్కు లేకుండా చేస్తున్న ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆత్మకూరు (ఎం)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం వద్ద నల్లజెండాలతో ఢిల్లీ జంతర్మంతర్ దగ్గర జరుగుతున్న ధర్నాకు వెళ్తున్న సిపిఎం నాయకుల అరెస్టును ఖండిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల విధానంలో ఎస్ఐఆర్ (సర్)విధానం తీసుకువచ్చి సుమారు దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారని సామాన్యులు దళితులు మైనారిటీల ఓట్లు ఎక్కువగా తొలగింపబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తాత తండ్రుల పుట్టిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలంటే ఎలా అని సాంకేతిక కారణాలతో పేర్లు తప్పులున్న నోటీసులు ఇచ్చి తొలగిస్తున్నారని అన్నారు. ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలని ఢిల్లీ జంతర్మంతర్లో అనేక ప్రజా సంఘాలు సిజేఎస్ మరియు సిపిఎం ఇతర ప్రజా సంఘాలు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిర్బంధంగా అక్రమంగా అరెస్టులు చేస్తూ బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వం జరుగుతుందని ప్రజలు మోడీ పాలనకు చెమర గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్,మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి,కందడి వెంకటరెడ్డి, వీరస్వామి, యాదయ్య, బుగ్గ రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణంలో ఎస్‌బీ స్టోర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీ స్టోర్‌ను ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన స్టోర్ ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్టోర్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 11

దసరా పండుగ సందర్భంగా చాలామంది తమ స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు ఇళ్లలో చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. పండుగకు ఊళ్లకు వెళ్లే వారు తమ ఇళ్ల భద్రత విషయంలో ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లా పరిధిలో చోరీల నియంత్రణకు పోలీసు శాఖ తరపున అన్ని అవసరమైన చర్యలు చేపడుతున్నామని, రాత్రి వేళల్లో పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటుగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్నన్నారు.గ్రామాల్లో, కాలనిలలో అనుమానాస్పద వ్యక్తులు



సంచరించినా, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని కోరారు. లి దొంగతనాలు దృష్ట్యా పోలీస్ శాఖ వారి పలు సూచనలుపాటించాలి ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు. బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు. ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100/112 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి.

దుర్గామాత ఆగమన వేడుకలకు శాసనసభ్యుడు గండ్రకు ఆహ్వానం

వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆహ్వానం

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 11



గణపురం మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు ఘనంగా నిర్వహించనున్న దుర్గామాత ఆగమన కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు శాసనసభ్య లును ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావును కలిసి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. దుర్గామాత ఆగమనాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొంటే కార్యక్రమానికి మరింత శోభ చేకూరుతుందని తెలిపారు. ఆహ్వానం స్వీకరించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆగమన వేడుకల్లో ప్రజలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ ప్రారంభం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు11/మీడియా టుడే:



అక్టోబర్ 10 నుండి 18 వరకు బతుకమ్మ సంబురాలు. బతుకమ్మ పూలశిల్పం. బతుకమ్మ సహజ సౌందర్య ప్రతీక. తీరొక్క పూలతో బతుకమ్మను చేయడం జానపదుల హస్తకళకు ఎత్తిన జెండా. బతుకమ్మను చేసుకుంటూ పల్లె ప్రజలు మురిసిపోతుంటారు. గుళ్ళో కాదు ఇండ్లలోనే నిలుపుకున్న అమ్మ దేవత బతుకమ్మ. వేలయేండ్ల మానవ సంస్కృతికి పట్టిన పూలహారతి. బతుకమ్మ తెలంగాణ అస్తిత్వ ప్రకటనగా గౌరవం అందుకున్నది. తెలంగాణ లోనే కాకుండా అనేక దేశాలో తెలంగాణ ప్రజలు బతుకమ్మ ఉత్సవాలు జరుపుకుంటున్నారు. శ్రీలక్ష్మి నీ మహిమలూ గౌరమ్మ చిత్రమై తోచునమ్మా! బతుకమ్మను లక్ష్మీ, పార్వతీ, సరస్వతుల త్రిమూర్త్యాత్మక స్వరూపంగా భావిస్తారు. బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణలో దేవీనవరాత్రులతో సమానంగా నడుస్తాయి. ఆశ్వయుజ శుద్ధపాడ్యమికి ఒక రోజు ముందు మొదలై నవమి వరకు కొనసాగుతాయి. దేశంలోని చాలా ప్రాంతాల్లో అనేక పండుగలు, పర్వాలు జరుగుతాయి. అవి కొద్దిపాటి తేడాతో అనేక చోట్ల నిర్వహిస్తారు కాని తెలంగాణప్రాంత ఆత్మను ప్రకటించేపండుగ బతుకమ్మ. జనసామాన్యంలో నుండి ఏర్పడ్డ విశ్వాసంతో పుట్టిన పండుగ బతుకమ్మ. ఈ బతుకమ్మకు అర్థం జీవించు – బ్రతికించు అని. అదే తెలంగాణ సంస్కృతిలో ఆయువుపట్టుగా నిలిచింది. అన్యోన్య అనురాగం, ప్రేమించేతత్వం తెలంగాణ ప్రాంత ప్రజల్లో ఉందంటే దానికి మూలసూత్రం బతుకమ్మలో కన్పిస్తుంది. జానపదుల ఆచారాలు చాలా ప్రాచీనమైనవి. అవి వేలయేండ్ల పూర్వపువి. ఒక్కో జాతికి, ప్రాంతానికి పరిమితమైనవి. బతుకమ్మ జానపదుల పండుగ. బతుకమ్మ ఆటలో గుస్సాడి నృత్యం, చప్పట్లలో జానపదుల పాట, ఆటల కలయిక తెలంగాణ మూలాలను ఎరుకపరిచే మంచి సంప్రదాయం. బతుకమ్మ పండుగను తొమ్మిది దినాలు తొమ్మిది రకాలుగా చేస్తారు.

భగభగ మండే ఎండలకు విలవిలలాడుతున్న వ్యవసాయ కూలీలు!

ఎల్‌నినో ఎండలను సైతం లెక్కచేయకుండా మిరప మొక్కలు నాటుతున్న కూలీలు

రెక్కాడితే డొక్కాడని కుటుంబాల జీవనపోరాటం.. అట్టపేపర్లనే టోపీలుగా మార్చుకొని పనులు

మీడియా టుడే, ఏటూరునాగారం:



ముగు జిల్లా ఏటూరునాగారం మండలంలో భానుడు భగభగ మండుతున్నాడు. ఎండ తీవ్రతకు ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. అయితే రెక్కాడితే డొక్కాడని నిరుపేద వ్యవసాయ కూలీలు మాత్రం మండుటెండలను సైతం లెక్కచేయకుండా పొలాల్లో కష్టపడుతున్నారు. కుటుంబ పోషణ కోసం ఎండను సైతం ఎదుర్కొంటూ తమ శ్రమను నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా వ్యవసాయ పనులు మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మెట్ట భూముల్లో మిరప మొక్కలు నాటేందుకు వెళ్తున్నారు. ఉదయం నుంచి ఎండ తీవ్రత పెరుగుతున్నప్పటికీ పనులను ఆపలేని పరిస్థితి వారిది. రోజువారీ కూలి పనులపైనే ఆధారపడి జీవించే కుటుంబాలకు పని చేస్తేనే పూట గడిచే పరిస్థితి ఉండటంతో, ఎండ ఎంత తీవ్రంగా ఉన్నా పొలాలకు వెళ్లక తప్పడం లేదు. అట్టపేపర్లే టోపీలుగా.. నీళ్లే ఆధారం!మండుతున్న ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు కూలీలు అట్టపేపర్లను టోపీలుగా మార్చుకొని తలపై పెట్టుకుంటున్నారు. ఎండ నేరుగా తలపై పడకుండా ఉండేందుకు అందుబాటులో ఉన్న వాటితోనే రక్షణ పొందుతున్నారు. పనుల మధ్యలో కొద్దిసేపు ఆగుతూ నీళ్లు తాగి తిరిగి మిరప మొక్కలు నాటే పనిలో నిమగ్నమవుతున్నారు.

ఎండ తీవ్రతను తట్టుకోవడం కష్టంగా ఉన్నప్పటికీ, కుటుంబ అవసరాలు తీర్చాలనే ఆరాటంతో చెమటోడ్చి పనిచేస్తున్నారు. వారి శ్రమ, జీవనపోరాటం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న కష్టాలకు అద్దం పడుతోంది. జీవనోపాధి కోసం తప్పని తిప్పలువ్యవసాయ పనులే జీవనాధారంగా ఉన్న కూలీలకు పని దొరికిన రోజే ఆదాయం లభిస్తుంది. పని చేయకపోతే కుటుంబ పోషణ భారంగా మారుతుంది. దీంతో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పొలాలకు వెళ్లి పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మండుటెండల్లో పనిచేసే వ్యవసాయ కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. పొలాల వద్ద తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఒకవైపు భగభగ మండే ఎండలు.. మరోవైపు కుటుంబాన్ని పోషించాల్సిన బాధ్యత.. ఈ రెండింటి మధ్య రామన్నగూడెం వ్యవసాయ కూలీలు సాగిస్తున్న జీవనపోరాటం అందరినీ ఆలోచింపజేస్తోంది.

కరెంటు కోతలతో ఎండిపోతున్న పంటలు - రైతుల గోడు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

రాష్ట్రంలో విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోతూ రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని నిరసిస్తూ, భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ కోతల కారణంగా వ్యవసాయానికి సరిపడా కరెంటు అందక రైతులు సాగు చేసిన పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే పెట్టుబడుల కోసం అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులు, కరెంటు కోతలతో మరింత నష్టాల పాలవుతున్నారని పేర్కొన్నారు రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరాపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారురైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి విద్యుత్ కోతలను నివారించాలని, సాగునీటి అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయాలని వారు కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృద్విరాజ్ గౌడ్, హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, సైదాపూర్, బిందెవరపల్లి, ఎల్కతుర్తి మండలాల అధ్యక్షులు బుక్యా సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి, జాలిగం రమేష్, దంచనాల శ్రీనివాస్, శ్రీరామోజు శ్రీనివాస్, మంతుర్తి శ్రీకాంత్ యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు తోట స్వరూప, గుగ్లోత్ తిరుపతి నాయక్, తక్కళ్ళపల్లి సంపత్ రావు, బిజెపి జిల్లా నాయకులు దొడ్డి శ్రీనివాస్, వెల్దండి రాజేంద్రప్రసాద్, మెడబోయిన స్వరూప, బొల్లి శ్రీనివాస్, పిల్లి నర్సయ్య, జనగామ వేణుగోపాల్ రావు, తోట సమ్మయ్య, తగురం లక్ష్మణ్, చిన్మయి, గొల్లపల్లి విరాచారి, కర్ణకంటి నరేష్, అడేపు శ్రీవర్ధన్, ముష్కర వెంకటేష్, జనగామ కిష్టయ్య, కుంట స్వప్నరెడ్డి, బైరి అరుణ్, తడిసిన రమేష్ రెడ్డి, మడక రవికుమార్, మునిపాల అశోక్, పెరుమల్ల భరద్వాజ్, పయ్యావుల రాజు, చిదిరాల వెంకటేష్, అల్లి కుమారస్వామి, మ్యాకాల సురేందర్ రెడ్డి, పకీడే సంపత్, బోయిని మహేష్, వివిధ బాధ్యతల్లో ఉన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు భుశంకర చారి, నారోజు నరేష్, పోలోజు రవీందర్, మల్లం ప్రశాంత్, ఎడమల రాజు,మూల లక్ష్మారెడ్డి, కొమ్మిడి సంజీవరెడ్డి, వంగర ముకుందరెడ్డి, దానవేని రమేష్, గుంటి బాలయ్య, బొమ్మగాని రంజిత్, గూగులోత్ లక్పతి, బానోత్ అనిల్ కుమార్ , రైనా నాయక్, గంగుల కుమార్, వేముల ప్రసాద్, ఆవుల కుమార్, రాయికుంట తిరుపతి, గిరిమల రాజు, సుమన్ నాయక్ భూతగడ్డపు బాలరాజు రాగుల చంద్రశేఖర్ రెడ్డి కుంట మల్లయ్య బాలగోని మల్లేష్ కవ్వ రాంరెడ్డి ఇటికాల కుమారస్వామి నారాయణ పోలు శ్రీనివాస్ పెనాల శ్రీనివాస్ పిట్టల సంతోష్ ప్రదీప్ లావుడియా రాజన్ నాయక్ సొల్లు రజనీకాంత్ బొల్లి సుధాకర్ మెరుగు రవీందర్ కొలిపాక కిరణ్ బాసబత్తిని మధు కే రమేష్ ఇస్లావత్ తిరుపతి గంటల రాజేందర్ పుట్ట కొమరయ్య రాహుల్ నాగరాజు బత్తుల శ్రీనివాస్, గుర్రాల అశోక్ రెడ్డి,దొమ్మడి వీరన్న దొడ్డి శ్రీనివాస్, పోతురాజు సుధాకర్ భాష వేణి కిరణ్, రఘువరన్ ,కేశవన్ కుమార్,రాజేశ్వరరావు మోకిడి వినోద్ ఆనంద్ మెరుగు శ్రీనివాస్ గండు సారయ్య దొంగల వేణు శనిగరపు ఐలయ్య బొల్లంపల్లి శ్యామ్ తల్లాపల్లి సతీష్, మదుకర్, కొండ్ర మోహన్ చారి, లాడే ఆదర్శ్, బైరవేని శ్రీనివాస్, గుల్ల తిరుమలేష్, కొల శ్రీనివాస్, కొడం రమేష్ , ఠాకూర్ శామ్ సింగ్, నమిండ్ల ప్రవీణ్, సందేలా సుదర్శన్, సందేలా మధు, సందేలా చందు, పాల్గొన్నారు.

ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 275 మంది లబ్ధిదారులకు రూ. 2.75 కోట్లకు పైగా ఆర్థిక సాయం

పేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత:- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.



నిజామాబాదు అక్టోబర్ 11 (మీడియా టుడే ప్రతినిధి):
నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 275 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ. 2,75,31,900 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అందజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, ఆడబిడ్డల వివాహాలు పేద కుటుంబాలకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షాదీ ముబారక్ పథకం కింద 149 మంది లబ్ధిదారులకు రూ. 1,49,17,284, కళ్యాణ లక్ష్మి పథకం కింద 126 మంది లబ్ధిదారులకు రూ. 1,26,14,616 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ రెండు పథకాల ద్వారా మొత్తం 275 మంది లబ్ధిదారులకు రూ. 2,75,31,900 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టిందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచుల ఆత్మ గౌరవం బతుకమ్మ

అంగరంగ వైభవంగా అటుకుల బతుకమ్మ వేడుకలు

కోదాడ, అక్టోబర్ 11 (మీడియా టుడే)–:
బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, పూల సౌందర్యానికి ప్రతీక. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఐకమత్యం, స్త్రీల సృజనాత్మకతను చాటిచెప్పే అద్భుతమైన పండుగ బతుకమ్మ అని మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. సోమవారం కోదాడ బాయ్స్ హై స్కూల్ నందు కోదాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అటుకుల బతుకమ్మ వేడుకల వారు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ... మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ..బతుకమ్మ అంటే "బతుకు అమ్మా!" అని అర్థం. అమ్మవారిని ప్రకృతి స్వరూపిణిగా భావించి, వివిధ రకాల కాలానుగుణ పూలతో బతుకమ్మను పేర్చి, భక్తిశద్ధలతో పూజిస్తారు. మహిళలు, బాలికలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకుంటారని తెలిపారు. బతుకమ్మ పండుగ రోజు వారి విశిష్టత గురించి వివరించారు. బతుకమ్మ పండుగ విశిష్టతప్రకృతి ఆరాధన తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి పూలతో ప్రకృతిని పూజించడం జరుగుతుందన్నారు. గౌరీదేవిని పూజిస్తూ మహిళల జీవన సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సును ఆకాంక్షించడం స్త్రీల గౌరవం అని అన్నారు. కులమత భేదాలు లేకుండా మహిళలంతా ఒకచోట చేరి పండుగ జరుపుకోవడం బతుకమ్మ ప్రత్యేకత అన్నారు. జానపద పాటలు, ఆటలు, సంప్రదాయ దుస్తులు, పూల అలంకరణలతో ప్రాంతీయ వారసత్వాన్ని కాపాడుకోవడం, స్థానికంగా లభించే పూలను ఉపయోగించడం ద్వారా ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేయడం, బతుకమ్మను సాధారణంగా ఆశ్వయుజ మాసంలో మహాలయ అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు. ప్రతి రోజుకు



ఒక ప్రత్యేకమైన పేరు, నైవేద్యం, ఆచార ప్రాధాన్యం ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నూనె సులోచన, మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులు కౌన్సిలర్ వంగూరి గోపి, కొల్లు చత్రయ్య, మందలపు శేషయ్య, మైలారి శెట్టి భాస్కర్, మల్లె కొండలు, ఎర్నేని రత్న కుమార్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లు పూర్తి



మహబూబ్‌నగర్, అక్టోబర్ 11 (మీడియా టుడే) :
శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. అమ్మవారి ఆలయాలను విద్యుత్ దీపాలతో, పూలతో అందంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీలు తెలిపాయి.సంకట మోచన కథ:పూర్వం ఒక ఊరిలో రాజుకు ఎన్నో సంకటాలు వచ్చాయి. రాజ్యంలో కరువు, ప్రజల్లో భయం నెలకొంది. రాజు తన గురువును అడిగాడు – "ఈ సంకటం ఎలా తీరుతుంది?" అని.అప్పుడు గురువు చెప్పారు – బి"శరన్నవరాత్రులలో 9 రోజులు నిష్ఠతో దుర్గా మాతను పూజిస్తే, ఎంతటి సంకటమైనా తొలగిపోతుంది"రాజు భక్తితో 9 రోజులు అమ్మవారిని పూజించగా, 9 అవతారాలతో అమ్మవారు ప్రత్యక్షమై – బి"నిన్ను వేధిస్తున్న సంకటాలన్నీ తొలగిస్తున్నాను. నీ రాజ్యం సుభిక్షంగా ఉంటుంది"బి అని వరం ఇచ్చింది. అప్పటి నుండి నవరాత్రుల్లో అమ్మవారిని పూజిస్తే సకల సంకటాలు తొలగుతాయని భక్తుల నమ్మకం.– పురోహితులు ఆదిత్య .శరన్నవరాత్రి 9 రోజుల అమ్మవారి అవతారాలు – విశిష్టత:శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9 రోజుల పాటు దుర్గా మాత 9 అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తుంది. 1వ రోజు – శైలపుత్రి: నవదుర్గలలో మొదటి అవతారం. ధైర్యం, స్థిరత్వానికి ప్రతీక. 2వ రోజు – బ్రహ్మచారిణి: తపస్సుకు ప్రతీక. జ్ఞానం, వైరాగ్యాన్ని ప్రసాదిస్తుంది. 3వ రోజు – చంద్రఘంటా: శాంతికి, ధైర్యానికి ప్రతీక. భయాలను తొలగిస్తుంది. 4వ రోజు – కూష్మాండా: తన చిరునవ్వుతో విశ్వాన్ని సృష్టించిన తల్లి. ఆరోగ్యం, ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తుంది. 5వ రోజు – స్కందమాత: సంతాన భాగ్యం, రక్షణకు ప్రతీక. 6వ రోజు – కాత్యాయని: మహిషాసురుడిని సంహరించిన అవతారం. దుష్ట శక్తులను నాశనం చేస్తుంది. 7వ రోజు – కాళరాత్రి: భక్తులకు శుభాన్ని కలిగిస్తుంది. శుభంకరి అని పిలుస్తారు. 8వ రోజు – మహాగౌరీ: పాపాలను తొలగించి మనశ్శాంతిని ఇస్తుంది. ఈ రోజు దుర్గాష్టమిగా ప్రసిద్ధి. 9వ రోజు – సిద్ధిధాత్రి: సకల సిద్ధులను ప్రసాదించే తల్లి. జ్ఞానం, విజయాలను ప్రసాదిస్తుంది. 9 రోజుల పాటు ఈ 9 అవతారాలను పూజిస్తే సకల సంకటాలు తొలగి, సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక

ఘనంగా అల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 11
స్థానిక హుజురాబాద్ లోని అల్ఫోర్స్ జీనియస్ స్కూల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని, పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐకమత్యానికి, సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. హుజురాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ జీనియస్ పాఠ శాలలో ఆదివారం ఘనంగా నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ రెంటాల సుహాసినితో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి, దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సంద ర్భంగా డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను ఎంతో వైభవంగా, ఉత్సాహంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాల్లో చివరి రోజైన సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ఎంతో ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతీ వైభవానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు, యువతులు సామూహికంగా జరుపుకునే ఈ పండుగ ఐక్యతకు, సంతోషానికి ప్రతీకగా నిలుస్తుం దన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ అద్భుతమైన సంప్రదాయాన్ని కాపాడుకుంటూ భావితరాలకు అందిం చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ రెంటాల సుహాసిని మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలం గాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. పూలను పూజించడం ద్వారా ప్రకృతి పట్ల మనకున్న గౌరవం, పర్యావరణ పరిరక్షణ పట్ల మన బాధ్యతను ఈ పండుగ చాటిచెబుతుందన్నారు. బతుకమ్మ వేడుకలు కుటుంబ సభ్యులను, స్నేహితులను, సమాజంలోని ప్రజలను ఒకచోట చేర్చి ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి పండుగల్లో పాల్గొనడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకుని వాటిని భవిష్యత్తులోనూ కొనసాగించే అవకాశం కలుగుతుందని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థినులు వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకువచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు బతుకమ్మ పాటలకు అనుగుణంగా చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణం బతుకమ్మ పాటలు, నృత్యాలతో సందడిగా మారింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో నిరసన తెలిపిన మల్లన్నసాగర్ ముంపు బాధితులు

సొంత కారుకే పోస్టర్లు అంటించి ఆవేదన -ముంపు బాధితుడు బండ్ల స్వామి ఆవేదన

మద్దతు తెలిపిన ముంపు గ్రామాల యువకులు

గజ్వేల్అక్టోబర్ 11మీడియా టూ డే
గజ్వేల్ లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సొంత మోటార్ కారు వాహనానికి ముంపు బాధిత సమస్యలను అధికారుల దృష్టికి తేవడానికి పోస్టర్ ప్రచారం ద్వార వినూత్న నిరసనఈ సందర్భంగా ముంపు బాధితులు మాట్లాడుతూ గత పాలనలో అన్యాయం జరిగింది ఈ ప్రజా పాలనలో నిర్లక్ష్యం చేస్తున్నారు మల్లన్న సాగర్ నిర్వాసితుల పెండింగ్ పరిహారాలు,పునరావాస ప్యాకేజీలు వెంటనే అందించాలని ,ప్రజల అంతిమయాత్ర దహన సంస్కారాల కు శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ ఆర్ కాలనీ లో మహిళలకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని, యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, కాలనీలో బడి,గుడి నిర్మాణం లు చేపట్టాలని,కనీస మౌలిక వసతులు నీరు,రోడ్,డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఇటీవల కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదని వెంటనే అమలు చేయాలని ఇప్పటికే చాల ఆలస్యం అయిందని ప్రభుత్వ అధికారులు ఇటు వైపు చూడడం లేదనే డిమాండ్లతో ముందుకెళ్లడానికి ముంపు బాధితుల జేఏసీ తరపున పోరాటం చేయాలని నినాదాలు మనందరం గుంపుగట్టి గల మెత్తితే అధికారులు ఇటు వైపు చూసే అవకాశం ఉందని రాజకీయాలకతీతంగా నిర్వాసితుల బాధలను బయటకు చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని గజ్వేల్ లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వినూత్న నిరసన కార్యక్రమం ముంపు బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి తన సొంత వాహనానికి పోస్టర్ ద్వార వినూత్న



ప్రచారం మద్దతు తెలిపిన యువకులు భవిష్యత్తులో పోరాటానికి రాజకీయ పార్టీలకతీతంగా జేఏసీ గా ఏర్పడి పోరాటాలకు సిద్ధమని ప్రకటన ఈ కార్యక్రమంలో ముంపు గ్రామాల యువకులు పాల్గొన్నారు

శ్రీసోమేశ్వర ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరణలో చండిక అమ్మవారు

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం అక్టోబర్11:



పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన స్వయంభూ శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవాల్లో మొదటిరోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అగ్రసేన్ మహారాజ్ చౌక్ నిర్మాణానికి భూమిపూజ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ అక్టోబర్ 11
అదిలాబాద్: పట్టణంలోని డోక్వాల్ కాంప్లెక్స్ పక్కన అగ్రసేన్ మహారాజ్ చౌక్ నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి అనూష సతీష్ మాట్లాడుతూ.. అగర్వాల్, మార్వాడీ సమాజాలకు ఆరాధ్యుడైన అగ్రసేన్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు ఆయన పేరిట చౌక్ ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమని, సంతోషంగా ఉందని తెలిపారు. అగ్రసేన్ మహారాజ్ గొప్ప ఆదర్శాలు, సమాజానికి అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గతంలో క్షత్రియుడిగా ఉన్న అగ్రసేన్ మహారాజ్ మహాభారత యుద్ధ సమయంలో జరిగిన హింసను చూసి, హింసకు దూరంగా ఉంటూ అహింసా మార్గాన్ని ఎంచుకుని వైశ్య సమాజ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడిగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. అలాంటి మహనీయుని పేరిట అగ్రసేన్ మహారాజ్ చౌక్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రసేన్ మహారాజ్ కమిటీ సభ్యులు, అగర్వాల్ సమాజ్ కమిటీ సభ్యులు, రాజస్థానీ సమాజ ప్రతినిధులు, బజరంగ్‌లాల్ అగర్వాల్, మోహన్ అగర్వాల్, ఓమ్ సెట్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో వైభవంగా చండీ హోమం, అన్నదానం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 11



హైదరాబాద్,సర్వపితృ అమావాస్యను, పురస్కరించుకుని ఆదివారం కోటి రాణీ పార్క్ సమీపంలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ హోమంలో భక్తులు విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించారు. లోకకళ్యాణం, శాంతి, సమృద్ధిని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హోమ క్రతువు అనంతరం మధ్యాహ్నం 12:30 గంటల నుంచి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.బజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు సౌజన్యంతో ఈ అన్నదాన సేవ జరిగింది. సర్వపితృ అమావాస్య పర్వదినాన సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడం, భక్తిశ్రద్ధలను చాటుకోవడం ప్రశంసనీయమని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులతో పాటు రామేశ్వర్, సంగం, రవి మరియు ఇతర ముఖ్య సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.

హైదర్‌నగర్ ఈద్గాలో వర్షాల కోసం ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



కూకట్‌పల్లి, అక్టోబర్ 11
(మీడియా టుడే ప్రతినిధి):
హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్ గ్రామ ఈద్గా వద్ద తెలుగు రాష్ట్రాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోవాలని ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ నిర్వహించి ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమానికి హైదర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానాలు ప్రత్యేక దువా నిర్వహించి, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రైతులకు మేలు కలగాలని, భవిష్యత్తులో కరువు కాటకాలు సంభవించకుండా అల్లా కరుణించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో హైదర్‌నగర్ డివిజన్‌కు చెందిన ముస్లిం సోదరులు హబీబ్, మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ ఫస్సియుద్దీన్, యాసీన్, సూర్య ఉదయం ఎడిటర్ భాషా, స్థానిక ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరిఫ్ ప్రాణాలను కాపాడేందుకు మీ సహాయం కావాలి

త్రిపురారం మండలం నల్లగొండ జిల్లా, నల్లగొండ జిల్లా బ్యూరో



త్రిపురారం గ్రామానికి చెందిన ఆరిఫ్‌కు అక్టోబర్ 9వ తేదీ రాత్రి వేంపాడు సమీపంలో ఘోరమైన బైక్ ప్రమాదం జరిగింది. తలకు తీవ్ర గాయాలవడంతో ప్రస్తుతం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో వెంటి లేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.ఒకవైపు ప్రాణాలతో పోరాడుతున్న ఆరిఫ్, మరోవైపు చేతిలో చిల్లిగవ్వ కూడా లేక ఆందోళనలో ఉన్న ఆయన కుటుంబం. ఈ కష్ట సమయంలో వారికి మనమే అండగా నిలుద్దాం. అందరూ అర్థం చేసుకొని సహకరించగలరు.